


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 288 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు ఆదివారం 21 జూన్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :288 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SUN 21 JUNE 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## చంద్రబాబు ఒక కర్మ యోగి.. ఆయనలా ప్రతీ సీఎం పనిచేయాలి

- ఉండవల్లిలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబుపై రాందేవ్ ప్రశంసలు
- చంద్రబాబును యోగి, కర్మ యోగిగా అభివర్ణించిన యోగా గురువు
- ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి చంద్రబాబు కృషి చేస్తున్నారని కితాబు
- ప్రజా రాజధాని అమరావతి ఇప్పుడు యోగ రాజధానిగా మారిందన్న రాందేవ్
- చంద్రబాబులాగే ప్రతీ ముఖ్యమంత్రి పనిచేస్తే దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని వ్యాఖ్య

- మిగతా 2లో



## భారత ఆరోగ్య రంగానికి ప్రోటిజెనిక్స్ సేవలు ఆదర్శం

- విశాఖలోని ప్రోటిజెనిక్స్ ప్లాంట్‌ను సందర్శించిన పల్లా
- ఆరోగ్య రంగంలో సంస్థ సేవలు ఆదర్శనీయమని ప్రశంస
- ప్రోటిజెనిక్స్ స్ఫూర్తితో స్వదేశంలో పెట్టుబడులు పెట్టాలని పిలుపు
- సంస్థకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని హామీ

భారత ఆరోగ్య రంగ స్వావలంబనలో ప్రోటిజెనిక్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని ఏపీ టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రశంసించారు. విదేశాల్లో ఉన్న తెలుగువారు ప్రోటిజెనిక్స్‌ను స్ఫూర్తిగా తీసుకుని స్వరాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం విశాఖలోని జీనోమ్ వ్యాలీలో ఉన్న ప్రోటిజెనిక్స్ ప్లాంట్‌ను ఆయన సందర్శించి, యాజమాన్యంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. "అత్యవసరమైన ప్లాస్మా ఆధారిత ఔషధాల తయారీలో దేశీయ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రోటిజెనిక్స్ చేస్తున్న కృషి అభినందనీయం. ఆరోగ్య రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో ఇలాంటి సంస్థలే కీలకం" అని పేర్కొన్నారు. ప్లాస్మా ప్రోటీన్ థెరప్యూటిక్స్‌పై దృష్టి సారించిన

- మిగతా 2లో



## ఉండవల్లిలో 'యోగాంధ్ర' కార్యక్రమం..


- ఉండవల్లి గుహల వద్ద 'యోగాంధ్ర' కార్యక్రమం
- ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు, యోగా గురు రాందేవ్
- చంద్రబాబును కర్మయోగి అంటూ కొనియాడిన రాందేవ్
- మోదీ లక్ష్యాలకు సీఎం సహకారం అద్భుతమన్న యోగా గురు
- ఆసక్తిగా యోగాసనాలను తిలకించిన ముఖ్యమంత్రి

- మిగతా 2లో

# రైతులకు ప్రతి విషయంలో అండగా ఉన్నాం

## అన్నదాత సుఖీభవ: రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు జమ చేసిన సీఎం చంద్రబాబు

- చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుట్లలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లు విడుదల
- తొలి విడతగా ఒక్కో రైతుకు రూ.7 వేల చొప్పున ఆర్థిక సాయం
- కడప, కర్నూలులో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు వర్చువల్‌గా శంకుస్థాపన
- వ్యవసాయ స్టాళ్లను పరిశీలించి రైతులతో మాట్లాడిన ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు ప్రభుత్వం అండగా నిలిచింది. 2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం కింద తొలి విడత ఆర్థిక సాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుట్ల వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన బటన్ నొక్కి 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,125 కోట్లను జమ చేశారు. ఈ సాయంతో ప్రతి రైతు ఖాతాలో తొలి విడతగా రూ.7,000 జమ అయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి, అంతకుముందు వ్యవసాయ, ఉద్యానవన శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. రైతులు, మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ప్రాసెసింగ్ యూనిట్లు, వర్మీ కంపోస్టు తయారీ, నూనె గింజల మిషన్ వంటి ప్రదర్శనల గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీఎం కిసాన్ పథకంపై ప్రధాని మోదీ ప్రసంగించిన కార్యక్రమాన్ని రైతులతో కలిసి సీఎం వీక్షించారు. ఇదే వేదిక నుంచి ముఖ్యమంత్రి 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా కడప, కర్నూలు జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ ప్లాంట్లు 2026 డిసెంబరు నాటికి కార్యకలాపాలు ప్రారంభిస్తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఇతర నేతలు, అధికారులు పాల్గొన్నారు.



## 'నా జీవిత భాగస్వామిగా దొరకడం నా అదృష్టం'..

- అర్ధాంగి భువనేశ్వరికి సీఎం చంద్రబాబు భావోద్వేగ బర్త్‌డే విషెస్
- భార్య, తల్లి, వ్యాపారవేత్తగా ఆమె మా జీవితాల్లో వెలుగు నింపారని కొనియాడిన సీఎం
- భువనేశ్వరి దయ, కరుణ ఎందరికో ఆదర్శమని ప్రశంస
- నీలాంటి వ్యక్తి జీవిత భాగస్వామిగా లభించడం నా అదృష్టమంటూ పోస్ట్


- మిగతా 2లో

## హార్మూజ్‌ను మళ్లీ మూసివేస్తున్నాం - ఇరాన్



అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంతో పశ్చిమాసియాలో పరిస్థితులు కుదుటపడుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. హార్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ నిరంతరం భీకర దాడులు

- మిగతా 2లో



## భారత్ ధర్మసత్రం కాదు: అమిత్ షా వ్యాఖ్యలు

- చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా మార్చుకుంటున్నారని విమర్శలు
- ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి దేశం నుంచి పంపిస్తామని స్పష్టీకరణ
- ఈ దేశానికి చెందిన వారు మాత్రమే ఇక్కడుంటారని ఉద్ఘాటన

శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే, కాంగ్రెస్ పార్టీలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్ ధర్మసత్రం కాదని, ఈ దేశం పౌరులకు మాత్రమే ఇక్కడ నివసించే హక్కు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని

- మిగతా 2లో

## రూ.10 లక్షల కోట్ల అప్పు..

### విజయ్ ప్రభుత్వానికి అన్నామలై కీలక సూచన

- ఆర్థికవేత్తలు, నిపుణులతో సంప్రదింపుల బృందం ఏర్పాటు చేయాలని ప్రతిపాదన
- రాష్ట్ర అప్పులు రూ.10 లక్షల కోట్లు దాటాయని శ్వేతపత్రంలో వెల్లడి
- 2031 నాటికి పని చేసే వయసు జనాభా తగ్గనుందని, ఇప్పుడే చర్యలు తీసుకోవాలని హెచ్చరిక

- మిగతా 2లో



## ముద్రగడ పద్మనాభంకు అస్వస్థత.. హైదరాబాద్‌లో చికిత్స.. ఆరోగ్యంపై జగన్ ఆరా!

- కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ముద్రగడ
- ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు
- కుటుంబ సభ్యులకు ఫోన్ చేసిన జగన్
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన వైసీపీ అధినేత
- రెగ్యులర్ కిడ్నీ ట్రీట్‌మెంట్‌లో భాగంగానే ఆసుపత్రికి తీసుకొచ్చామన్న కుటుంబ సభ్యులు

- మిగతా 2లో



## 'పాక్‌లో మీడియా స్వేచ్ఛ లేదు'.. కుండబద్ధలు కొట్టిన అమెరికా!



- ఇరాన్‌తో ఒప్పందం విషయంలో గందరగోళం
- అమెరికా తరహాలో పాక్‌లో మీడియా స్వేచ్ఛ లేదన్న వాన్స్
- అందుకే ఒప్పంద వివరాలు త్వరగా వెల్లడి కాలేదని వ్యాఖ్య
- ఒప్పందం కుదర్చడం తమ ఘనతగా చెప్పుకొంటున్న పాక్
- వాన్స్ వ్యాఖ్యలతో పాక్‌కు ఇబ్బందికర పరిస్థితి

- మిగతా 2లో

## పీఎం కిసాన్ 23వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని మోదీ

- 9.44 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,880 కోట్లు జమ
- ప్రతి లబ్ధిదారునికి రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం
- పశ్చిమ బెంగాల్‌లోని తారకేశ్వర్ నుంచి నిధుల బదిలీ కార్యక్రమం

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకంలో భాగంగా 23వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం విడుదల చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బటన్ నొక్కి, ఈ నిధులను

- మిగతా 2లో



## రూ.లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడాం.. మాపై దుష్ప్రచారం ఆపండి

### హైడ్రా కమిషనర్ రంగనాథ్



- హైడ్రాకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటూ రంగనాథ్ ఆగ్రహం
- హైడ్రాను బద్నాం చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- సిటీలో ఇప్పటి వరకు 600 ఆపరేషన్స్ పూర్తి చేశామని వెల్లడి
- తమకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదన్న రంగనాథ్
- హైడ్రా ఎప్పుడూ మౌనంగా ఉండదని స్పష్టీకరణ

- మిగతా 2లో

# చంద్రబాబు ఒక కర్మ యోగి.. ఆయనలా ప్రతీ సీఎం పనిచేయాలి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక యోగి, కర్మ యోగి అని, ఆయనలా దేశంలోని ప్రతి ముఖ్యమంత్రి పనిచేస్తే 'వికసిత్ భారత్' లక్ష్యం 2047 కంటే ముందే సాకారం అవుతుందని యోగా గురువు బాబా రాందేవ్ ప్రశంసించారు. శనివారం ఉండవల్లిలోని ప్రజావేదిక వద్ద 'యోగాంధ్ర' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీఎం చంద్రబాబు సైతం ఈ కార్యక్రమంలో పాలుపంచుకుని, రాందేవ్ బాబా నిర్వహించిన యోగసాధనను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా బాబా రాందేవ్ మాట్లాడుతూ.. "సీఎం చంద్రబాబు నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు, కానీ నేను యోగా అతిథిగా వచ్చాను. ఈ వయసులో కూడా ఆయన ఎంతో ఆరోగ్యంగా, చురుకుగా ఉండటం స్ఫూర్తిదాయకం. చంద్రబాబు అభివృద్ధి, దార్శనికత కలిగిన ముఖ్యమంత్రి" అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్', 'ఏక్ భారత్-శ్రేష్ఠ్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' వంటి లక్ష్యాల సాధనకు చంద్రబాబు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని కొనియాడారు. భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపేందుకు ప్రధాని చేస్తున్న కృషికి చంద్రబాబు తోడుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణంపై కూడా రాందేవ్ బాబా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రజా రాజధాని అమరావతి ఇప్పుడు యోగ రాజధానిగా మారింది. ఈ రాజధానిని పచ్చదనంతో, అద్భుతమైన అందాలతో తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడి ప్రకృతి సౌందర్యం స్విట్జర్లాండ్‌ను తలపిస్తోంది" అని కితాబిచ్చారు. అంతకుముందు ఉండవల్లి గుహల్లో కొలువైన పద్మనాభ స్వామిని దర్శించుకున్నానని, ఇక్కడి అరటి, మామిడి పండ్లు చాలా రుచిగా ఉన్నాయని తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. చంద్రబాబు ప్రకృతి ప్రేమికుడు, సాంస్కృతిక ప్రేమికుడు, యోగా ప్రేమికుడు, సర్వజన ప్రేమికుడు అని అభివర్ణించారు.

ఈ కార్యక్రమంలో రాందేవ్ బాబా తన శిష్యులతో కలిసి యోగాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వ్యూ

# జగన్ కాంగ్రెస్ కు దగ్గరవుతున్నారా? ఈ ప్రచారంలో నిజమెంత?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కాంగ్రెస్ తో జత కడుతున్నారన్న ప్రచారం ఊపందుకుంది. ఇటీవల మీడియా సమావేశంలో ఆయన చేసిన కాక్రోచ్ వ్యాఖ్యలతో ఆయన కాంగ్రెస్ కు మరింత చేరువయ్యారని, బీజేపీకి దూరమవుతున్నారన్న కక్యాంపెయిన్ సోషల్ మీడియాలో నడుస్తుంది. అంతకు ముందు నుంచే ఈ ప్రచారం జరుగుతుంది. కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ కు దగ్గరవుతున్నారని సోషల్ మీడియాలో హోరెత్తిపోతుంది. బెంగళూరులో తన నివాసంలో ఉంటున్న జగన్ డీకే శివకుమార్ తో భేటీ అయ్యారన్న వార్తలు కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి.

**కర్ణాటక నుంచి...**

బీజేపీ పై దేశ వ్యాప్తంగా ఎదురవుతున్న వ్యతిరేకతతోనే కాంగ్రెస్ కు దగ్గరవుతున్నారని, అందుకే కర్ణాటక నుంచి వైఎస్ షర్మిలకు రాజ్యసభ స్థానం దక్కకుండా చేయడం వెనక కూడా జగన్ ఉన్నారంటూ మరొక ప్రచారం కూడా జరిగింది. తాజాగా ఏపీలో తాము కాక్రోచ్ లుగా మారుతామని జగన్ చేసిన వ్యాఖ్యలను తీసుకుని ఆయనను హస్తం పార్టీకి దగ్గర చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఇందులో నిజానిజాలు పరిశీలిస్తే... జగన్ కాంగ్రెస్ తో జత కట్టడానికి అసలు ఇష్టపడరు. ఎందుకంటే 2012లో పార్టీ పెట్టిన నాటి నుంచి జగన్ కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూనే వస్తున్నారు. అప్పటి నుంచి జగన్ ఒంటరిగానే పోటీ చేస్తూ వస్తున్నారు. ఇటు బీజేపీ, అటు కాంగ్రెస్ తో కలవకుండానే ఎన్నికల్లో పోటీ చేస్తూ తన పార్టీకి ప్రత్యేక ఓటు బ్యాంకును సంపాదించుకున్నారు.

**ఏపీ రాజకీయాలకే...**

జగన్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకే పరిమితమవుతారు. ఆయన తెలంగాణ వైపు కూడా చూడరు. అలాంటింది రాష్ట్ర విభజనకు కారణమయిన కాంగ్రెస్ తో ఎందుకు జట్టు కడతారు? అన్న ప్రశ్నకు ప్రచారం చేసే వారి నుంచి సమాధానం ఉండదు. అందులోనూ వైసీపీ ఓటు బ్యాంకు అంతా కాంగ్రెస్ నుంచి వచ్చిందే. మళ్లీ కాంగ్రెస్ తో కలిస్తే తాను రెండు దశాబ్దాలుగా ఏర్పరచుకున్న ఓటు బ్యాంకును తిరిగి కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గ చూపే చేసే చర్యలకు అస్సలు దిగరన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. బీజేపీ ఇప్పుడు కేంద్రంలో బలంగా ఉంది. ప్రాంతీయ పార్టీల విషయంలో కఠిన వైఖరిని అవలంబిస్తుంది. జగన్ బీజేపీకి రహస్య మిత్రుడు. బలమైన బీజేపీని కాదని, కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకునేంత రాంగ్ స్టెప్ ను రాజకీయంగా జగన్ వేయరన్నది కూడా అంతే వాస్తవం. అందుకే జగన్ వచ్చే ఎన్నికల్లోనూ ఒంటిరిగానే పోటీ చేస్తారు. ఒకవేళ ఎన్నికల అనంతరం పొత్తు ఇవ్వాల్సి వస్తే బీజేపీతో చేతులు కలుపుతారు కాని, తనను పధ్నాలుగు నెలల పాటు జైల్లో ఉంచిన కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతివ్వరన్నది వాస్తవం.

# 'పాక్‌లో మీడియా స్వేచ్ఛ లేదు'.. కుండబద్ధలు కొట్టిన అమెరికా!

అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం విషయంలో పాకిస్థాన్‌కు మరోసారి ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలు ఇస్లామాబాద్‌ను ఇరకాటంలోకి నెట్టాయి. ఒప్పంద వివరాల విడుదల ఆలస్యంపై స్పందించిన ఆయన పాకిస్థాన్‌లో అమెరికా తరహా పత్రికా స్వేచ్ఛ లేదని వ్యాఖ్యానించారు. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన వాన్స్ అమెరికాలో ఒప్పందాల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలనే అంచనాలు ఉంటాయని చెప్పారు. కానీ పాకిస్థాన్, ఖతార్ వ్యవస్థల్లో అలాంటి సంప్రదాయం లేదని వ్యాఖ్యానించారు. అందుకే ఇరాన్‌తో ఒప్పంద వివరాలు విడుదల చేసే విషయంలో కొంత గందరగోళం ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికే ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో పాకిస్థాన్ 180 దేశాల్లో 153వ స్థానంలో ఉంది. అక్కడ జర్నలిస్టుల స్వేచ్ఛపై అంతర్జాతీయ సంస్థలు గతంలోనూ ఆందోళనలు వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో వాన్స్ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని తమ దౌత్య విజయంగా పాకిస్థాన్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. అయితే స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన సంతకాల కార్యక్రమం రద్దు కావడం కూడా పాకిస్థాన్‌కు ఇబ్బందిగా మారింది. చివరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ డిజిటల్ పద్ధతిలో ఒప్పందంపై సంతకాలు చేశారు.

# భారత్ ధర్మసత్రం కాదు: అమిత్ షా వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి, వారిని వెళ్లగొడతామని హెచ్చరించారు. శనివారం మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో మహాలక్ష్మి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా మార్చుకుని రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే ప్రయత్నిస్తున్నారని అమిత్ షా ఆరోపించారు. "ఈ దేశం ధర్మసత్రం కాదని వారికి స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. ఈ దేశానికి చెందిన వారు మాత్రమే ఇక్కడ ఉంటారు. ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి, దేశం నుంచి తరిమికొడతాం" అని ఆయన పేర్కొన్నారు.

## ముద్రగడ పద్మనాభంకు అస్వస్థత.. హైదరాబాద్‌లో చికిత్స.. ఆరోగ్యంపై జగన్ ఆరా!

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవమున్న సీనియర్ నాయకుడు, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలియడంతో ఇరు రాష్ట్రాల్లోని ఆయన అభిమానులు ఆందోళనకు గురయ్యారు.

గత కొన్ని రోజులుగా ముద్రగడ పద్మనాభం కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే ఆరోగ్య సమస్యలు కాస్త ఎక్కువవడంతో కుటుంబ సభ్యులు ఆయనను హైదరాబాద్ తీసుకొచ్చి ఆసుపత్రిలో జాయిన్ చేశారు. గత రెండు రోజులుగా వైద్యులు ఆయనకు డయాలసిస్ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగానే ఉందని, ఆందోళన చెందాల్సిన పనిలేదని చికిత్స అందిస్తున్న డాక్టర్ల టీమ్ అధికారికంగా వెల్లడించింది. ముద్రగడ అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న వైసీపీ అధినేత జగన్... ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఫోన్ ద్వారా ఆరా తీశారు. ముద్రగడ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన జగన్... ఆయన అత్యంత త్వరగా, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. మరోవైపు, ముద్రగడ ఆసుపత్రిలో చేరారనే వార్త బయటకు రాగానే సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు షురూ అయ్యాయి. దీంతో ఆయన ఆరోగ్యంపై కాపు శ్రేణుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, ముద్రగడ కుటుంబ సభ్యులు వెంటనే స్పందిస్తూ ఆందోళనలకు చెక్ పెట్టారు. "ఆయన క్షేమంగా ఉన్నారు. కేవలం రెగ్యులర్ కిడ్నీ ట్రీట్‌మెంట్‌లో భాగంగానే ఆసుపత్రికి తీసుకొచ్చాం. దయచేసి ఇంటర్నెట్‌లో వచ్చే ఎలాంటి అవాస్తవాలను, తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దు" అని విజ్ఞప్తి చేశారు.

# రూ.లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడాం.. మాపై దుష్ప్రచారం ఆపండి

హైదరాబాద్ లో ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న 'హైడ్రా'పై గత కొన్ని రోజులుగా వ్యతిరేక ప్రచారం జరుగుతోందంటూ ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ తీవ్రంగా స్పందించారు. కొందరు పనిగట్టుకుని తమ సంస్థను బద్నాం చేయడానికి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈరోజు హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన హైడ్రా యాక్షన్ ప్లాన్, ఇప్పటివరకు సాధించిన విజయాలపై పక్కా లెక్కలతో క్లారిటీ ఇచ్చారు

హైడ్రా కేవలం కూల్చివేతలకే పరిమితం కాలేదని, ఇప్పటివరకు సిటీలో దాదాపు 600 ఆపరేషన్స్ పూర్తి చేసి, ఆక్రమణదారుల గుప్పిట్లో ఉన్న సుమారు లక్షా పదివేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను, చెరువులను, పార్కులను కాపాడామని రంగనాథ్ వెల్లడించారు. దోపిడీకి గురికాకుండా ఉండాలనే ఆకాంక్షతోనే ప్రత్యేక తెలంగాణ కోసం ఇక్కడి ప్రజలు కొట్లాడారని, ఆ ఆశయాలకు అనుగుణంగానే ప్రభుత్వ ఆస్తులను రక్షిస్తున్నామని చెప్పారు. "రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. మాకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదు. ఎంఐఎం అయినా, అధికార కాంగ్రెస్ అయినా మాకు ఒకటే. ఫాతిమా కాలేజీ లాంటి విద్యాసంస్థలు భాగ్యనగరంలో చాలా ఉన్నాయి. చట్టం అందరికీ సమానమే. హైడ్రా ఎప్పుడూ సైలెంట్‌గా ఉండదు. అలాగని రాత్రికి రాత్రి వచ్చి ఇళ్లను కూల్చేస్తుందనేది అవాస్తవం" అని స్పష్టం చేశారు. గుడిసెలు వేసుకున్న వారిలో నిజమైన పేదలు ఎవరు అనేది పరిశీలిస్తామని, వారికి ప్రభుత్వం తరఫున డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని మానవీయ కోణంలో మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి నగరం అతలాకుతలం అయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఆక్రమణల వల్లే నాలాలు పూడిపోయి ఈ పరిస్థితి వచ్చిందన్నారు. "లక్ష మంది ప్రజలకు మంచి చేయాలన్నప్పుడు.. కొంతమంది ఆక్రమణదారులకు చెడు జరగక తప్పదు. ఒకవేళ హైడ్రా వైపు ఏమైనా తప్పు ఉంటే క్షమాపణ చెప్పడానికి కూడా సిద్ధమే. తప్పులు జరిగితే సరిదిద్దుకుంటూ ముందుకెళతాం. హైడ్రా పొలిటికల్ సెటిల్‌మెంట్లకు అడ్డాగా మాత్రం మారదు" అని తేల్చిచెప్పారు.

# పీఎం కిసాన్ 23వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని మోదీ

- మొదటి పేజి తరువాయి

నేరుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ విడత కింద దేశవ్యాప్తంగా 9.44 కోట్లకు పైగా అర్హులైన రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లోకి మొత్తం రూ. 18,880 కోట్లకు పైగా నగదు జమ అయింది. 'పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్' సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రతి లబ్ధిదారునికి రూ. 2,000 చొప్పున ఆర్థిక సాయం అందింది. వ్యవసాయ పనులతో పాటు ఇతర కుటుంబ అవసరాలకు ఈ మొత్తం రైతులకు సకాలంలో అండగా నిలుస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. 2019 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ పథకం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతల్లో ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. తాజా విడుదలతో కలిపి ఈ పథకం కింద ఇప్పటివరకు రూ. 4.46 లక్షల కోట్లకు పైగా నిధులను పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ విడతలో పశ్చిమ బెంగాల్‌లోని 45.35 లక్షల మంది రైతులకు రూ. 907 కోట్లు, గుజరాత్‌లోని 51.28 లక్షల మంది రైతులకు రూ. 1,025 కోట్లు అందాయి. దేశవ్యాప్త లబ్ధిదారులలో 2.18 కోట్లకు పైగా మహిళా రైతులు ఉండటం గమనార్హం. పథకం ప్రయోజనాలను సక్రమంగా పొందేందుకు రైతులు తమ ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. లబ్ధిదారులు తమ పేరును జాబితాలో తనిఖీ చేసుకునేందుకు జూఎెఎఐయిఖఅ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లోని 'ఫార్మర్స్ కార్నర్'ను సందర్శించవచ్చు.

# రూ.10 లక్షల కోట్ల అప్పు..

## విజయ్ ప్రభుత్వానికి అన్నామలై కీలక సూచన

తమిళనాడు రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని, ఈ విపత్కర పరిస్థితుల నుంచి గట్టెక్కేందుకు ఆర్థికవేత్తలు, విద్యావేత్తలు, వివిధ రంగాల నిపుణులతో కూడిన ఒక ఉన్నతస్థాయి సంప్రదింపుల బృందాన్ని ఏర్పాటు చేయాలని 'వుయ్ ది లీడర్' వ్యవస్థాపకుడు కె. అన్నామలై రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వం ఇటీవలే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేసిన నేపథ్యంలో అన్నామలై ఈ ప్రతిపాదన చేశారు. ప్రభుత్వం జూన్ 16న విడుదల చేసిన శ్వేతపత్రం ప్రకారం, తమిళనాడు ప్రత్యక్ష అప్పులు దాదాపు రూ.10 లక్షల కోట్లకు చేరాయి. ప్రభుత్వ రంగ సంస్థల బకాయిలను కూడా పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్రం మొత్తం అప్పు రూ.13.18 లక్షల కోట్లుగా ఉంది. రాష్ట్రానికి వచ్చే మొత్తం ఆదాయంలో 22.8 శాతం కేవలం వడ్డీల చెల్లింపులకే వెచ్చిస్తున్నట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది. గత ఐదేళ్ల కాలంలో జరిగిన ఆర్థిక దుర్వినియోగానికి ఈ శ్వేతపత్రం ఒక 'పోస్ట్‌మార్టమ్' లాంటిదని జూన్ 19న అన్నామలై వ్యాఖ్యానించారు. ఈ నివేదికను కేవలం ఒక సాకుగా చూపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకూడదని, తక్షణ దిద్దుబాటు చర్యల చేపట్టేందుకు దీనిని ఒక మార్గసూచిగా పరిగణించాలని ఆయన హితవు పలికారు. 2031 నాటికి తమిళనాడులో పనిచేసే వయసున్న జనాభా క్రమంగా తగ్గనుందని, ఇది అత్యంత ఆందోళనకరమైన విషయమని అన్నామలై హెచ్చరించారు. రాష్ట్ర ఆదాయ వనరులను పెంచుకోవడానికి, అప్పుల భారాన్ని తగ్గించుకోవడానికి ప్రభుత్వానికి గడువు చాలా తక్కువగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ఉండవల్లిలో 'యోగాంధ్ర' కార్యక్రమం..

యోగా గురు బాబా రాందేవ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసల వర్షం కురిపించారు. చంద్రబాబు ఒక కర్మయోగి అని అభివర్ణించారు. అమరావతిలోని ఉండవల్లి గుహల వద్ద శనివారం 'యోగాంధ్ర' కార్యక్రమంలో భాగంగా రాందేవ్ యోగాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబా రాందేవ్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షలైన 'ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' వంటి లక్ష్యాల సాధనకు చంద్రబాబు అందిస్తున్న సహకారం అమోఘమని కితాబిచ్చారు. ఆయన నాయకత్వ పటిమను కొనియాడారు. అంతకుముందు పతంజలి యోగా గురుకులం విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో యోగాకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, యోగా అభిమానులు పాల్గొన్నారు.

# హర్మ్యూజ్‌ను మళ్లీ మూసివేస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

చేస్తుండటాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. అమెరికా, ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన కారణంగా తాజాగా హర్మూజ్ మూసివేత నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇది తమ ప్రతిస్పందనలో మొదటి అడుగు అని, దురాక్రమణ ఇలాగే కొనసాగితే మరిన్ని చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ సంయుక్త సైనిక విభాగ కేంద్రమైన ఖతమ్-అల్ అన్బియా ప్రకటించినట్లు అక్కడి అధికారిక మీడియా పేర్కొంది. నౌకలు జలసంధి వైపు రావద్దని.. అలా వస్తే వాటి భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (×=+జ) స్పష్టం చేసింది. ఏదైనా ఒప్పందం అమలు దశలోకి వచ్చినప్పుడు మాత్రమే అన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొంది. ఇదే సమయంలో, మధ్యంతర ఒప్పందంపై అమెరికాతో చర్చలు జరిపేందుకు స్విట్జర్లాండ్‌కు

తమ బృందం వెళ్తున్నట్లు ఇరాన్ వెల్లడించింది. మరోవైపు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా త్వరలోనే స్విస్‌కు వెళ్లనున్నట్లు సమాచారం. సాంకేతిక అంశాలపై రెండు దేశాలు చర్చలు జరిపేందుకు శుక్రవారమే అక్కడకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ.. అది వాయిదా పడిన విషయం తెలిసిందే.

# భారత ఆరోగ్య రంగానికి ప్రోటిజెనిక్స్ సేవలు ఆదర్శం

- మొదటి పేజి తరువాయి

ఏపీలోని తొలి సంస్థ ఇదేనని ఆయన గుర్తుచేశారు. 2021లో ఎన్నారై వైద్యుల బృందం స్థాపించిన ఈ సంస్థ.. ఇంట్రావీనస్ ఇమ్యూనోగ్లోబులిన్ (×ఎ×+), హ్యూమన్ అల్బుమిన్, ఫ్యాక్టర్ ఎ××× వంటి కీలక ఉత్పత్తులను అభివృద్ధి చేస్తోంది. రోగనిరోధక లోపాలు, ఆటో ఇమ్యూన్ వ్యాధులు, రక్తస్రావ సమస్యల చికిత్సలో ఈ ఔషధాలు ఎంతో ఉపయోగపడతాయి. ప్రోటిజెనిక్స్ సంస్థను ఆదర్శంగా తీసుకుని ఎన్నారైలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పల్లా కోరారు. విశాఖతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని, ప్రజల ఆరోగ్య భద్రతకు తోడ్పడే ఇలాంటి సంస్థలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# 'నా జీవిత భాగస్వామిగా దొరకడం నా అదృష్టం'..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అర్ధాంగి నారా భువనేశ్వరికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. భువనేశ్వరిని తన జీవితంలో వెలుగుగా అభివర్ణిస్తూ ప్రశంసలు కురిపించారు.

"భార్యగా, తల్లిగా, వ్యాపారవేత్తగా మా అందరి జీవితాల్లో వెలుగు నింపే భువనేశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ చంద్రబాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. "నీ దయ, కరుణ, సానుకూల దృక్పథం ఎందరికో స్ఫూర్తినిచ్చాయి. నీ ఔదార్యంతో ఇతరులను ఉన్నత స్థానంలో నిలబెడతావు. నువ్వు చేపట్టే ప్రతి పాత్రకు అందాన్ని, ప్రయోజనాన్ని చేకూరుస్తావు" అని కొనియాడారు. "నీలాంటి అద్భుతమైన వ్యక్తి నా జీవిత భాగస్వామిగా లభించడం నా అదృష్టం. నీ బలం, ఆప్యాయత, మరెన్నో విధాలుగా నువ్వు ప్రతిరోజూ మా జీవితాలను ప్రకాశవంతం చేస్తున్నందుకు ధన్యవాదాలు. ఈ ఏడాది నీకు అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు. పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా భువనేశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు

**-జిల్లా కలెక్టర్ రాజాబాబు**






**కందుకూరు పెన్ పవర్, జూన్ 20**

గ్రామ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు పల్లెనిద్ర ' కార్యక్రమంలో భాగంగా శు క్రవారం రాత్రి కందుకూరు నియోజక వర్గం, లింగసముద్రం మండలంలోని యెర్రారెడ్డిపాలెం గ్రామంలో నిద్రించిన జిల్లా కలెక్టర్, శనివారం ఉదయంనే శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు తో కలసి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటిని సరఫరా చేస్తున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామంలో అందిస్తున్న సేవలతోపాటు స్థానిక సమస్యలపై ఆరా తీశారు. వారి నుంచి అర్జీలను స్వీకరించారు. తొలుత గ్రామ సచివాలయం వద్ద నరసింహ అనే వ్యక్తికి వినికిడి యంత్రాన్ని అందచేయడం జరిగింది. యెర్రారెడ్డి పాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన పల్లె నిద్ర కార్యక్రమంలో లక్ష్మీ నరసింహ అనే వ్యక్తి వినికిడి యంత్రం కావాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఒంగోలు నుండీ వినికిడి యంత్రాన్ని తెప్పించగా శనివారం ఉదయంనే సంబంధిత వ్యక్తికి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అందచేయడం జరిగింది. నా విన్నపాన్ని విని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఒక రోజులోనే వినికిడి యంత్రాన్ని అందచేయడం పట్ల లబ్ధిదారుడు లక్ష్మీ నరసింహ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. డ్వామా అధికారులను పనుల వివరాలు, కూలీలకు వేతనం చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడి పశువుల పాల ఉత్పత్తి ని మెరుగుపరచడానికి పశువుల దానాకు అనుబంధంగా ఖనిజ మిశ్రమం ప్యాకెట్స్ ను జిల్లా కలెక్టర్ అందచేసారు. గ్రామంలో పాడి పరిశ్రమను వృద్ది చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం చెత్త సంపద నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు వర్మీ కంపోస్టును తయారు చేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి ఆదాయం వచ్చేలా నిర్వహణ కేంద్రం పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తదుపరి జిల్లా కలెక్టర్ మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలించి, నీటిని క్లోరినేషన్ చేస్తున్న విధానంపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ, క్లోరినేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. అనేక ఖనిజాలతో కూడిన ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఈ నీటినే తాగేలా జిల్లా కలెక్టర్, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్సి కాలనీని సందర్శించి ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతున్న తీరును పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్తను ఇంటి వద్దే వేరు చేయాలని ప్రజలకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. అలాగే స్వచ్ఛ రథం వినియోగం పై కాలనీ వాసులకు జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామస్తులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే శుక్రవారం రాత్రి లింగసముద్రం మండలం , ఎర్రారెడ్డిపాలెం గ్రామంలో ' పల్లెనిద్ర ' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఆ సమయంలో గ్రామస్తులు కొన్ని సమస్యలను తెలపడం జరిగిందన్నారు. ఆ సమస్యలపై ఈ రోజు ఉదయంనే గ్రామంలో పర్యటించి సంబంధిత సమస్య పరిష్కారంపై అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామస్థులతో మాట్లాడటం, ఆ గ్రామంలో నెలకొని వున్న సమస్యలను తెలుసుకుని సత్వరం పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించేలా కృషిచేయడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఎలా సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు అనేది తెలుసుకోవడం జరుగుచున్నదన్నారు. పల్లె నిద్ర కార్యక్రమం పై ప్రజల్లో మంచి స్పందన ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రకాశం జిల్లా ముందుందని కలెక్టర్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో సంబంధిత అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ కనుపరుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. పల్లె నిద్ర కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, డిపిఓ వెంకటేశ్వరరావు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, ఇతర శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

**కాలువలు లేక... మురుగు ముందుకు సాగక**

# వర్షం వస్తే వీధులన్నీ మడుగులే

## దుర్గంధం, దోమలతో నరకయాతన





**పుల్లల చెరువు పెన్ పవర్ జూన్ 20**

వర్షాకాలం ప్రారంభమై రెండు జల్లులు పడితే చాలు... గ్రామ వీధులు మురుగు నీటి మడుగులుగా మారుతున్నాయి. కాలువల నిర్మాణాన్ని విస్మరించి కాంక్రీటు రహదారులు వేయడంతో మురుగు, వర్షపు నీరు ముందుకు సాగక రోడ్లపైనే నిలిచిపోతోంది. దీంతో ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారడంతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు రోజురోజుకూ దిగజారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పుల్లల చెరువు మండలంలోని ముటుకుల, సింగుపల్లి, రాచకొండ, నాయుడుపాలెం కొత్తూరు, పుల్లల చెరువు గ్రామ పంచాయతీల పరిధిలోని పలు వీధుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రహదారులకు ఇరువైపులా కాలువలు లేకపోవడంతో మురుగు నీరు, వర్షపు నీరు కలిసి రోడ్లపైనే నిలిచిపోతోంది. ఫలితంగా దుర్గంధం వెదజల్లుతూ పరిసర ప్రాంతాలను అస్వచ్ఛంగా మారుస్తోంది.వర్షపు నీరు నిలిచిపోవడంతో దోమలు, విష పురుగులు పెరిగిపోతున్నాయని, చిన్నారులు, వృద్ధులు తరచూ జ్వరాలు, వైరల్ వ్యాధుల బారిన పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ముటుకుల, సింగుపల్లి, రాచకొండ గ్రామాల ప్రధాన వీధుల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని చెబుతున్నారు. మురుగు పారుదలకు సరైన మార్గం లేక ఇళ్ల ముందు మురుగు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**అడుగడుగునా ప్రమాదమే... :** రోడ్లపై నిలిచిన మురుగు నీటి మడుగుల కారణంగా పాదచారులు, ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. నీటితో నిండిన గుంతలు కనిపించక జారి పడుతున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనుల నిమిత్తం బయటకు వెళ్లే మహిళలు, వృద్ధులు అడుగు ముందుకు వేయాలన్నా భయపడే పరిస్థితి నెలకొంది.కాలువలు ఉన్నా పూడికతో నిర్వీర్యం కొన్ని ప్రాంతాల్లో మురుగు పారుదలకు అనుసంధాన కాలువలు ఉన్నప్పటికీ, ప్రధాన రహదారుల వెంట ఉన్న కాలువలు పూడికతో కుంచించుకుపోవడం వల్ల నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. పూడిక తొలగింపు పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో మురుగు నీరు నిలిచిపోతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది. సంబంధిత అధికారులు పరిస్థితిని పరిశీలించి వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**అభివృద్ధి పనులు ఎక్కడ..? ..బీ** గ్రామాల్లో ఖరీదైన గృహాలు, భవనాలు, బహుళ నివేశన సముదాయాల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, ప్రాథమిక సదుపాయాలైన కాలువల నిర్మాణంపై మాత్రం దృష్టి సారించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. రోడ్లు నిర్మించడమే అభివృద్ధి కాదని, వాటికి అనుగుణంగా మురుగు పారుదల వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలి ..:** వర్షాకాలం పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యేలోపు గ్రామాల్లోని ప్రధాన వీధుల వెంట కాలువల నిర్మాణం చేపట్టడంతో పాటు, పూడికతో నిండిపోయిన కాలువలను శుభ్రం చేసి మురుగు పారుదలకు మార్గం సుగమం చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే పారిశుద్ధ్య సమస్యలు మరింత జటిలమై ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.రోడ్లు వేసి కాలువలు మరిచిపోతే ప్రజలకు ప్రయోజనం ఏమిటి? అని గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.ప్రస్తుతం మురుగు నీటి మడుగుల మధ్య జీవనం సాగిస్తున్న తమ సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు.

# నోరుజారిన పొగాకు బోర్డు ఆర్ ఎం

**-తిరగబడ్డ రైతులు -నిలిచిన వేలంపాట**

**-రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాడటం ఆగదు**

**-ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి హెచ్చరిక**

**కందుకూరు పెన్ పవర్, జూన్ 20**





పొగాకు రైతులను ఆదుకుంటానని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ఇచ్చిన హామీలను నెరవేర్చుటలో అధికారులు వైఫల్యం చెబుతున్నారని రైతు సంఘాల నాయకులతో పాటు అధికార పార్టీ నాయకులు సైతం చెబుతున్నారు. అలాంటి వారిలో ఒంగోలు పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ జి ఎల్ ప్రసాద్ రైతులతో ప్రవర్తించిన తీరు చూస్తే అర్థమౌతుందని పొగాకు రైతులు తెలుపుతున్నారు. గత మూడు రోజుల నుండి కందుకూరు పట్టణ పరిధిలోని 26వ పొగాకు వేలం కేంద్రంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో వేలంపాటను రైతులు నిలిపివేశారు. దాంతో ఒంగోలు రీజనల్ మేనేజర్ జి ఎల్ ప్రసాద్ శనివారం రైతులతో చర్చించటానికి కందుకూరుకి రావడం జరిగింది. రైతులతో స్నేహపూర్వకంగా మాట్లాడి సమస్య పరిష్కరించాల్సిన ఆయన ఆపి ఉన్న పొగాకు బేళ్ళ ను బ్లాక్ చేస్తా అంటూ మీకు నచ్చితే పాట పెడతాం లేదంటే లేదంటూ నోరు జారడంతో రైతులు ఇదెక్కడి న్యాయం అంటూ వేలం పాటను నిలిపివేశారు. విషయం తెలుసుకున్న రైతు నాయకులు సైతం పొగాకు బోర్డు వద్దకు చేరుకొని రైతులతో చర్చించారు. బుధవారం నిలిపివేసిన పొగాకు బేళ్లను పొగాకు వేలం నిర్వహణ అధికారి రైతులకు తెలియకుండానే ఆర్ఆర్ చేశారు. అయితే బుధవారం ఆగిన బేళ్లను శనివారం పాటలో కలిపి వేలం నిర్వహించాలని రైతులు కోరడంతో అసలు విషయం బయటకు వచ్చింది. దీంతో రైతులు ఆగ్రహించి రైతులను మోసం చేస్తారా అని ప్రశ్నించారు. అక్కడే ఉన్న ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వీరారెడ్డి సమస్యపై ఆర్ఎం తో మాట్లాడెందుకు ప్రయత్నించగా ఆర్ఎం ఆగ్రహంతో ఆయనపై నోరు జారుతూ విరుచుకుపడ్డారు. దాంతో రైతులకు రీజనల్ మేనేజర్ కు కొంతమేరకు వాగ్వాదం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు 20వేల రూపాయలకు తగ్గకుండా పాట నిర్వహించాలని లేదంటే పాట నిలుపుదల చేస్తామని రైతులు తెగేసి చెప్పడంతో రీజనల్ మేనేజర్ పాటను ప్రారంభించారు. అయితే రైతులకు చెప్పిన మాట ప్రకారం 20 వేలకు కాకుండా తగ్గించి పాటలు పెట్టడంతో రైతులు మళ్లీ వేలంపాటను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కే వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పొగాకు రైతులను ఒకపక్క ఆదుకుంటానని చెబుతుంటే అధికారులు వ్యాపారులతో కలిసి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొగాకు రైతులకు న్యాయం జరిగేంత వరకు ఏఐకేఎస్ తరపున రైతులకు అండగా ఉంటామని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రైతులకు కిలో 200 రూపాయలకు తగ్గకుండా వర్జినియా పొగాకు, లోబీడ్, నో బిడ్ లు లేకుండా కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసినా ఏ ఒక్క ప్రాంతంలోనూ ముఖ్యమంత్రి ఆదేశాలు అమలు చేయకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని ఆయన మండిపడ్డారు. రైతు సంఘాలు ఇచ్చిన చిన్న పిలుపుతో వేల సంఖ్యలో ట్రాక్టర్లతో నిరసనలో రైతులు పాల్గొన్నారు అంటే పొగాకు రైతు ఎంత ఆవేదనలో ఉన్నారో అర్థమవుతుందని ఆయన అన్నారు. పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పించకపోతే పోరాటాన్ని ఉధృతం చేసి రైతుకు న్యాయం జరిగేంత వరకు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ బ్రహ్మయ్య, పెమ్మసాని మాలకొండయ్య, బత్తిన వెంకట్రావు, తలపునేని మాధవ, అనుమోలు సురేష్, మలినేని వెంకట్రావు, మండవ రాజశేఖర్, జిల్లెళ్ళమూడి వెంకటేశ్వర్లు, మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడులో సీఎం చంద్రబాబుకు మంత్రి గొట్టిపాటి స్వాగతం



**పెన్ పవర్, (అద్దంకి) సంతమాగులూరు, జూన్ 20,**

పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగంగుట్ల గ్రామ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి రవికుమార్, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఘన స్వాగతం అందించారు. ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ముఖ్యమంత్రి పర్యటన కీలకంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 20**

# ఊరబాయిని చెత్తకుప్పగా మార్చిన నిర్లక్ష్యం..

**దుర్వాసనతో అంకిరెడ్డిపల్లి గ్రామస్తుల అవస్థలు"**

**స్పందించని అధికారులు - చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తుల విజ్ఞప్తి.**

రాచర్ల మండలం, యడవల్లి గ్రామపంచాయతీ పరిధి ఒకప్పుడు గ్రామ ప్రజలకు ఉపయోగపడిన ఊరబాయి నేడు చెత్తాచెదారానికి నిలయంగా మారింది. రాచర్ల మండలం యడవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఉన్న పురాతన ఊరబాయిలో కొందరు వ్యక్తులు విచక్షణారహితంగా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, పనికిరాని వస్తువులు , గృహ వ్యర్థాలను పడేస్తుండటంతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి ఆనుకొని ఉన్న ఈ ఊరబాయి తరతరాలుగా గ్రామ ప్రజల అవసరాలకు ఉపయోగపడుతూ వచ్చింది. అయితే ఇటీవల కాలంలో కొందరి నిర్లక్ష్య ధోరణి కారణంగా ఈ ప్రాంతం చెత్తకుప్పగా మారిపోయింది ప్లాస్టిక్ కవర్లు, పాత బట్టలు, గృహ వ్యర్థాలు, ఇతర చెత్తాచెదారం పేరుకుపోవడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. గ్రామంలోకి వెళ్లే ప్రధాన మార్గానికి సమీపంలోనే ఈ చెత్త నిల్వ ఉండటంతో అటుగా ప్రయాణించే ప్రజలు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం, సాయంత్రం వేళల్లో దుర్వాసన మరింత ఎక్కువగా ఉండటంతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు వాపోతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడేయడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు దోమలు, ఈగలు, ఇతర క్రిములు పెరిగే అవకాశం ఉంటుంది. అలాగే భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం కూడా ఉందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. గ్రామ ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తను తొలగించి, భవిష్యత్తులో అక్కడ వ్యర్థాలు వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, నిఘా పెంచాలని కోరుతున్నారు. గ్రామ పర్యావరణాన్ని కాపాడటం అధికారుల బాధ్యత మాత్రమే కాదు, ప్రజలందరి కర్తవ్యం కూడా ఊరబాయిని చెత్తకుప్పగా మార్చడం వల్ల భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం కలుగుతుంది" అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఊరబాయిలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, బాధ్యులపై చర్యలు తీసుకుని గ్రామ ప్రజలకు ఉపశమనం కల్పించాలని అంకిరెడ్డిపల్లి గ్రామస్థులు కోరుతున్నారు.

# 80వ సారి రక్తదానం చేసిన కనమర్లపూడి రమేష్

-రక్తదానంలో అరుదైన మైలురాయి
- 80వ సారి రక్తదానం చేసిన రమేష్
-మెగాస్టార్ స్ఫూర్తితో 80వ సారి రక్తదానం
-ప్రాణదాతగా నిలిచిన కందుకూరు యువకుడు కనమర్లపూడి రమేష్



**కందుకూరు పెన్ పవర్, జూన్ 20:**
రక్తదానం మహాదానం అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ కందుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య యువకుడు కనమర్లపూడి రమేష్ అరుదైన ఘనత సాధించారు. హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో శనివారం ఆయన 80వ సారి రక్తదానం చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. కందుకూరు పట్టణంలోని సిరి షాపింగ్ మాల్‌లో నివాసముంటున్న రమేష్, తన సొంత ఖర్చులతో హైదరాబాద్‌కు వెళ్లి రక్తదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఆయనకు ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవి సేవా స్ఫూర్తితో ప్రేరణ పొంది ఎన్నో సంవత్సరాలుగా నిరంతరం రక్తదానం చేస్తున్నానని తెలిపారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు 80వ సారి రక్తదానం చేయడం తనకు ఎంతో ఆనందం, సంతృప్తిని కలిగించిందన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి జీవదానం చేయగలమని, ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో మెగాస్టార్ చిరంజీవి కూడా రమేష్‌ను ప్రత్యేకంగా అభినందించిన విషయం తెలిసిందే. సమాజ సేవలో భాగంగా నిరంతరం రక్తదానం చేస్తున్న రమేష్ సేవాభావాన్ని పలువురు కొనియాడారు. 80 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన కనమర్లపూడి రమేష్‌కు ఆయన స్నేహితులు, అభిమానులు, పలువురు సామాజికవేత్తలు అభినందనలు తెలియజేశారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు నగదు బహుమతులు


-పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్రోత్సాహక కార్యక్రమం



**కందుకూరు పెన్ పవర్, జూన్ 20**
విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించాలనే లక్ష్యంతో కందుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1973-74 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల మిత్రుల సంఘం ఆధ్వర్యంలో కందుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు నగదు బహుమతులు అందజేశారు. ఇటీవల నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించి 571 మార్కులు పొందిన జి. అక్షయకు రూ.10,000 నగదు బహుమతి, ద్వితీయ స్థానం సాధించి 553 మార్కులు పొందిన జి. భానుశ్రీకి రూ.5,000 నగదు బహుమతిని పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు ప్రతిభ కనబరచడం అభినందనీయమని, ఇటువంటి ప్రోత్సాహకాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు మంచిరాజు మురళి, ఎస్‌కే సందాని, ముచ్చేలి ఉమామహేశ్వరరావు, ఉరిమి సుబ్బారావు, తటవర్తి సత్యనారాయణ, ఏకంబరం సత్యనారాయణ, గోనుగుంట సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ద్వారకారాణి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినులు హాజరయ్యారు. విద్యార్థినుల ప్రతిభను గుర్తించి నగదు బహుమతులు అందజేసిన పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

# పొదిలిలో కంటి అద్దాలు పంపిణీ చేసిన దేశం నాయకులు

**పొదిలి, పెన్ పవర్, జూన్ 20**
పొదిలిలో తెలుగుదేశం నాయకులు కంటి అద్దాలను పంపిణీ చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గతంలో పొదిలిలో జరిగిన పెదకాకానికి చెందిన శంకర హాస్పిటల్ ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఆ శిబిరంలో శంకర ఆసుపత్రికి చెందిన వైద్యులు కంటి పరీక్షలు జరిపి, 82 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. కాగా శనివారం నాడు ఆ యా కంటి ఆపరేషన్లు జరిపించుకున్న వారికి తెలుగుదేశం నాయకులు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెదకాకానికి చెందిన శంకర ఆసుపత్రి వైద్యుల తో పాటు మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, తెలుగుదేశం నాయకులు వై వెంకటేశ్వర రెడ్డి, మీగడ ఈశ్వరరెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.



# పరిశుభ్రతతోనే ఆరోగ్యం, ఆత్మగౌరవం సాధ్యం

-వెంగళాపురంలో స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు

-ప్రతి ఇంట పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యం -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, జూన్ 20**
ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిస్తూ తమ ఇల్లు, వీధి, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంతో పాటు ఆత్మగౌరవంతో జీవనం సాగించవచ్చని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. శనివారం కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రం మండలం వెంగళాపురం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎర్రారెడ్డిపాలెం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం అనంతరం గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించడంతో పాటు ప్రజల సమస్యలు, అవసరాలను నేరుగా తెలుసుకుంటున్నామని తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పరిసరాల పరిశుభ్రత గౌరవానికి సంబంధించిన అంశమని, భావితరాలకు కాలుష్యరహిత వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు




తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యకరమైన జీవనం గడపగలరని చెప్పారు. ప్రభుత్వం అందజేసిన తడి, పొడి చెత్త డస్ట్‌బిన్‌లను సద్వినియోగం చేసుకొని చెత్తను వేర్వేరుగా సేకరించి పంచాయతీ సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలకు ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముందు కలెక్టర్, ఎమ్మెల్యే అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల యోగక్షేమాలు తెలుసుకుని వారితో ముచ్చటించారు. అనంతరం



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ముస్తాబు కార్యక్రమం ప్రాముఖ్యతను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, డీపీఓ వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, ఇతర శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు దివి శివరాం

-ఘనంగా 76వ జన్మదిన వేడుకలు - అన్నదానం, మొక్కల నాటకం





**కందుకూరు పెన్ పవర్, జూన్ 20:**
కందుకూరు నియోజకవర్గ రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం 76వ జన్మదినోత్సవ వేడుకలు శనివారం కందుకూరులో ఘనంగా నిర్వహించారు. ప్రజాసేవకు అంకితభావంతో పాటు కార్యకర్తల సంక్షేమాన్ని తన బాధ్యతగా భావించిన నాయకుడిగా గుర్తింపు పొందిన దివి శివరాంకు అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం దివి శివరాం సేవలను స్మరించుకుంటూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటారు. అలాగే అన్న క్యాంటీన్‌లో పేదలకు ఉచిత భోజనంతో పాటు స్వీట్లు పంపిణీ చేసి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మాట్లాడుతూ, "కందుకూరు అభివృద్ధికి దివి శివరాం చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కార్యకర్తలకు అండగా నిలిచి పార్టీకి బలమైన క్యాడర్‌ను నిర్మించిన నాయకుడు ఆయన" అని కొనియాడారు. కార్యక్రమంలో కందుకూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తలపనేని వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మన్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, మాజీ ఎంపీపీ పొడపాటి శ్రీనివాసరావు, కాంట్రాక్టర్ రావూరి రామకోటయ్య, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు, షేక్ ఫిరోజ్, షేక్ బాజీ, మహర్షి శ్రీను, బెల్లం రామ్‌లాల్, కొత్తూరి సుధాకర్, చితిరాల గోపాల్, గద్దం నవీన్, దివి మాధవరావు, రెడ్డిమాసు నరసింగరావు, పబ్బిశెట్టి రాజా, బత్తిన వెంకన్న, నల్లమోతు శ్రీహరి, పిన్నంరాజు ప్రభాకర్, కాకుమాను మాధవరావు తదితరులు పాల్గొన్నారు. "ప్రజల మధ్యే తన జీవితం గడిపిన నాయకుడు... కార్యకర్తల కష్టాన్ని తన కష్టంగా భావించిన వ్యక్తి... దివి శివరాం" అంటూ పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాలతో నిర్వహించడం విశేషంగా నిలిచింది.

# బ్యాంకు మేనేజర్ పదవికి చాలా సందర్ వన్నె తెచ్చిన అబ్దుల్ ఫారూఖ్

**బదిలీపై వెళ్తున్న కొమరోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ ఫరూక్ ను ఘనంగా సన్మానించిన ,సిబ్బంది ఖాతాదారులు, గ్రామ పెద్దలు.**





**కొమరోలు పెన్ పవర్ జూన్ 20**
కొమరోలు లోని యూనియన్ బ్యాంకు లో మేనేజర్ గా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న షేక్ అబ్దుల్ ఫరూక్ తమ పదవికి వన్నెతెచ్చారని పలువురు పేర్కొన్నారు. కొమరోలు లోని యూనియన్ బ్యాంకులో మేనేజర్ గా పనిచేస్తున్న అబ్దుల్ ఫారూఖ్ సాధారణ బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా సీతారాంపురం బ్రాంచ్ కి మేనేజర్ గా బదిలీ అయ్యారు. ఫారూఖ్ బదిలీపై వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం కొమరోలు లోని యూనియన్ బ్యాంకు లో బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు జి ఎస్ ఎం వలి అధ్యక్షత వహించగా, రిటైర్డ్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు నాదెళ్ల పెద్ద సుబ్బరాయుడు, మేనేజర్ అబ్దుల్ ఫారూఖ్ తండ్రి రిటైర్డ్ హిందీ పండిట్ షేక్ ఇమామ్ హుస్సేన్, నూతన మేనేజర్ లక్ష్మీనారాయణ, బదిలీపై వెళుతున్న మేనేజర్ అబ్దుల్ ఫరూక్, కొమరోలు ఎంపీటీసీ సభ్యులు ఎస్ఎం సుభాని తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆ సందర్భంగా నాదెళ్ల పెద్ద సుబ్బరాయుడు మాట్లాడుతూ బ్యాంకు మేనేజర్ పదవికి వన్నె తెచ్చారని తెలిపారు. బ్యాంకు అభివృద్ధికి ఖాతాదారుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసి అందరి ఆదరాభిమానాలు పొందాలని పేర్కొన్నారు. సీతారాంపురం బ్రాంచ్ లో కూడా మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. నూతన మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ , తాను బ్యాంక్ అభివృద్ధికి ఖాతాదారుల అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని అంటూ అబ్దుల్ ఫారూఖ్ కు ఇచ్చిన సహాయ సహకారాలు తనకు కూడా అందించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు .అబ్దుల్ ఫారూఖ్ తండ్రి ఇమామ్ హుస్సేన్ మాట్లాడుతూ, తన కుమారుడు బాల్యం నుంచి ఎంతో క్రమ శిక్షణ గల విద్యార్థిగా అభివృద్ధి చెందారని ,ఇప్పటికి ఆయనలో అవే సద్గుణాలు అదే క్రమశిక్షణ కొనసాగుతున్నాయని అయితే వృద్ధాప్యంలో ఉన్న తమకు దూరంగా వెళ్ళవలసి రావటం తమను బాధిస్తున్నదని, కానీ ఉద్యోగ ధర్మంలో బదిలీలు తప్పవని ఆయన అన్నారు. సన్మాన గ్రహీత అబ్దుల్ ఫరూక్ మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి, బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు ,డిపాజిట్ దారుల సహకారంతో కృషి చేశానని అంటూ సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తాను చదువు కోసం ,ఉద్యోగ ధర్మంగా ఇతర రాష్ట్రాలలో కూడా పనిచేశానని, అయితే తాను పుట్టి పెరిగి, చదువుకున్న గ్రామంలోనే బ్యాంకు మేనేజర్ గా విధులు నిర్వహించే అవకాశం లభించడం తన పూర్వజన్మ సుకృతం అని పేర్కొన్నారు. తనకు బ్యాంకు సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించారంటూ వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో మాజీ సైనికుల సంఘం నాయకులు అమీర్ భాష, పలువురు ఖాతాదారులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు పలువురు వివోఏలు, పొదుపు సంఘాల మహిళలు, బ్యాంకు సిబ్బంది, అభిమానులు అబ్దుల్ ఫారూఖ్ సేవలను కొనియాడుతూ ఉపన్యసించి ఘనంగా సన్మానించారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

- జిల్లా ఎస్ పి ఆదేశంతో పర్యావరణ పరిరక్షణ దళంగా మారిన ప్రకాశం జిల్లా పోలీసులు





**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 20**
ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో, పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయా పోలీస్ స్టేషన్లలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ , పోలీస్ కార్యాలయ ప్రాంగణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రం చేసి, చెత్తను తొలగించారు. గుణపం, పారలు ఉపయోగించి పిచ్చి మొక్కలను తొలగించారు. ఇలా శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ, పర్యావరణ పరిరక్షణకు తమ పాత్రను పోషించారు. మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని అందువలన మనసు ప్రశాంతతతో కూడి ఆరోగ్యకర వాతావరణంలో, క్రమశిక్షణగా విధులు నిర్వర్తించొచ్చునని, మన చుట్టూ ఉంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యతని ఆర్ఐ సీతారామిరెడ్డి తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టారు.స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, ప్రతిజ్ఞ చేశారు.

# పాత మాగులూరులో ముమ్మర పారిశుధ్య పనులు



**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 20**
సంతమాగులూరు మండలం పాత మాగులూరు గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి గద్దల జ్యోతిర్మయి ఆదేశాలు, మండల పంచాయతీల విస్తరణ అధికారి నల్లూరి శివప్రసాద్ సూచనల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ జానీ బాషా ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. గ్రామ నాయకులు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు చల్లా కోటేశ్వరరావు, గ్రామ కమిటీ నాయకులు జిల్లా నాగేశ్వరరావు పర్యవేక్షణలో కాలువలలో పేరుకుపోయిన మురుగు, పూడిక తొలగింపు పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను ప్రతి నెలా క్రమం తప్పకుండా చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాలని గ్రామస్తులు ఈ సందర్భంగా అధికారులను, నాయకులను కోరారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**రైతులకు రూ:21.27 కోట్ల చెక్కు పంపిణీ -జ్యోతీప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్.**

**రైతుల కోసం 'రైతన్నా మీకోసం' కార్యక్రమం నిర్వహిస్తున్నామన్న కలెక్టర్ -సాగులో రసాయనాల వినియోగాన్ని తగ్గించాలని రైతులకు సూచన.**

**ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని వ్యవసాయ అవసరాల కోసమే రైతులు వినియోగించుకోవాలన్న ఎమ్మెల్యే**





**గుడ్లూరు, పెన్ పవర్, జూన్ 20**

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతుకు ఆదాయాన్ని పెంపొందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంలో భాగంగా 2026-27 సంవత్సరంలో అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్న సందర్భంగా శనివారం గుడ్లూరులో నిర్వహించిన కందుకూరు నియోజకవర్గస్థాయి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ పీ.రాజాబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు, అధికారులు ఎమ్మెల్యే, కలెక్టర్ లకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి, కలెక్టర్ రాజాబాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకంలోని లబ్ధిదారులను ఉద్దేశించి పశ్చిమ బెంగాల్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పల్నాడు జిల్లా చిలకలూరిపేట నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన ప్రసంగాలను రైతులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ పీ.రాజాబాబు మాట్లాడుతూ రైతులకు ప్రతిస్థాయిలోనూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోందని కలెక్టర్ అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేలా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా చేదోడువాదోడుగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఈ పథకం కింద ప్రస్తుత సంవత్సరంలో మొదటి విడతలో జిల్లా వ్యాప్తంగా 1,87,208 మంది రైతు కుటుంబాలకు రూ.125.65 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేసిందన్నారు. కందుకూరు నియోజకవర్గానికి రూ.21.27 కోట్ల ఆర్థిక ప్రయోజనం లభిస్తున్నట్లు చెప్పారు. సాగులో మరింత ఆదాయం పొందేందుకు రసాయనాల వినియోగాన్ని తగ్గించాలని, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మెళకువలు పెంచుకోవాలని రైతులకు ఆయన సూచించారు. ఈ దిశగానే ' రైతన్నా మీకోసం ' కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. తమ భూములకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులకు కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వ్యవసాయ అవసరాల కోసమే వినియోగించుకోవాలని సూచించారు. సబ్ కలెక్టర్ డి.హిమవంశీ మాట్లాడుతూ వినూత్న సాంకేతిక విధానాలను అవలంబించడం ద్వారా మరింత ఆదాయం పొందేలా దృష్టి సారించాలని రైతులకు సూచించారు. భూసార పరీక్షలు చేయించుకుంటూ పంట మార్పిడి విధానాలను అవలంబించాలని చెప్పారు. అనంతరం లబ్ధిదారులైన రైతులకు ఈ పథకం కింద అందిన ఆర్థిక సహాయ మెగా బ్యాంకు చెక్కును ఈ కార్యక్రమంలో ప్రదానం చేశారు. మేకపోతు రాఘవులు అనే రైతుకు 30 రకాల ధాన్యాలతో కూడిన ప్రత్యేక కిట్టును కూడా కలెక్టర్, ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, ఇతర అధికారులు, కందుకూరు నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు శ్రావణి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పిడి రత్నకుమారి, ప్రకృతి వ్యవసాయ డీపీఎం సుభాషిణి, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు వరలక్ష్మి, పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ సుజన్ కుమార్, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, పలువురు స్థానిక అధికారులు, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నియోజకవర్గ మండల అధ్యక్షులు, టీడీపీ నాయకులు, మహిళలు, స్థానిక మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్, ఎంపీడీఓ, తహశీల్దార్, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచి భోజనం పెట్టండి..
# ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురండి

*చుండి మోడల్ స్కూల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే*

*ఇంటూరి నాగేశ్వరరావు*

*సౌకర్యాలపై విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే*





**వలేటివారిపాలెం, పెన్ పవర్ జూన్ 20**

చుండి మోడల్ స్కూల్ ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, తాగునీరు, ఇతర వసతుల గురించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్నా, తనకు మెసేజ్ చేస్తే వెంటనే స్పందిస్తానని చెప్పి వారికి తన ఫోన్ నెంబర్ ఇచ్చారు. భోజనం రుచిగా, నాణ్యతగా ఉండేలా తయారు చేయాలని కుకింగ్ సిబ్బందికి ఆయన సూచించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి ప్రతిపాదనలు, పలు అంశాలపై ప్రిన్సిపల్ తో చర్చించారు. ఆయన వెంట నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు మట్టెం శ్రావణి రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, కామినేని వీరయ్య, కామినేని అశోక్, మేకవ అశోక్ తదితరులు ఉన్నారు.

# నాయుడుపల్లిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**మార్కాపురం పెన్ పవర్ జూన్ 20**

మండలంలోని నాయుడుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామప్రజలకు అవగాహన కొరకు ర్యాలీగా వీధులలో వెళ్లి అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలకు వ్యర్థాలు వేరు చేసే విధానమును తెలియజేసారు. పచ్చదనశీ కొరకు స్వర్ణ గ్రామం కార్యాలయంలో మొక్కలను నాటేరు.ఈ కార్యక్రమంలో మార్కాపురం మండలం పరిషత్ అభివృద్ధి అధికారి ఏ..బాలచెన్నయ్య , డిప్యూటీ ఎంపీడీవో జీ.స్వర్ణలత ఎస్.జి.ఎస్. డబ్ల్యూ ఎంపీడీవో షేక్ ఖాజా, పంచాయతీ అభివృద్ధి అధికారి నారాయణ రెడ్డి, స్వర్ణ గ్రామ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# రూ.700 కోట్లతో గిద్దలూరు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు

**కూటమి రెండేళ్ల పాలన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వెల్లడి**

**గిద్దలూరు నియోజకవర్గ విజయోత్సవ సభకు హోరెత్తిన జనం**

**అబద్ధాలను తిప్పికొట్టి, నిజాలను గట్టిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**రూ. 90 కోట్లతో రాచర్ల గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ త్వరలో నిర్మాణం**

**ఎన్డీఏ శ్రేణులకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి దిశానిర్దేశం**



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 19**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీల త్రిముఖ సహకారంతో రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమాన్ని, మరోవైపు అభివృద్ధిని సమాంతరంగా పరుగులు పెట్టిస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి స్పష్టం చేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో భారీ విజయోత్సవ సభను శుక్రవారం నిర్వహించారు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుంచి సభా వేదిక వరకు కూటమి నాయకులు, మహిళలు, కార్యకర్తలతో కలిసి వందలాది మోటార్ సైకిళ్లతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ విజయోత్సవ సభకు నియోజకవర్గ నలుమూలల నుండి జనసందోహం వెల్లువలా తరలివచ్చింది.

**ఐదేళ్ల చీకటి పాలన నుంచి ప్రజలకు విముక్తి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, 2019-24 మధ్య సాగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు, విధ్వంసకర పరిపాలన నుంచి ప్రజలకు విముక్తి లభించిందన్నారు .గత ప్రభుత్వ హయాంలో మహిళలకు స్వేచ్ఛ కరువైందని, రైతులు, యువత, పేదల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు తాము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్కూల్ భవనాలు, బీసీ, అంబేద్కర్, కాపు సామాజిక వర్గాల కమ్యూనిటీ భవనాల నిర్మాణాలతో పాటు తాగు, సాగునీటి ప్రాజెక్టుల పనులన్నింటినీ గత పాలకుల స్వార్థ బుద్ధితో అడ్డుకొని నిలిపివేశారని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో అసలు సమస్యలే లేవన్నట్లుగా ఐదేళ్ల పాటు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిన పాలకులకు ప్రజలు సరైన బుద్ధి చెప్పారన్నారు. గత ప్రభుత్వ హయాంలో గిద్దలూరు నియోజకవర్గ భవిష్యత్తును అంధకారం చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలకు జరిగిన ఈ చారిత్రాత్మక అన్యాయంపై, వారి హక్కుల కోసమే తాను నిరంతరం పోరాడుతున్నానని, కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. గడిచిన రెండేళ్ల కూటమి పాలనలో లబ్ధిదారులకు అందిస్తున్న పెన్షన్ల పెంపుదల ఒక విప్లవాత్మకమైన మార్పు అని అశోక్ రెడ్డి కొనియాడారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సాధారణ పెన్షన్లను రూ4,000 కు, దివ్యాంగుల పెన్షన్లను రూ6,000 కు పెంచి పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు అలాగే కిడ్నీ, డయాలసిస్ వంటి తీవ్ర వ్యాధిగ్రస్తులకు రూ10,000లు మంచంపై నుంచి కదల్లేని స్థితిలో ఉన్న పక్షవాత బాధితులకు అత్యధికంగా రూ15,000 ల పెన్షన్ పంపిణీ చేస్తూ ప్రభుత్వం పెద్ద దిక్కుగా నిలిచిందన్నారు. ఈ విజయం తో రూ. 700 కోట్లతో ప్రగతి ప్రస్థానం సాధించామన్నారు. సుదీర్ఘమైన 25 సంవత్సరాల విరామం తర్వాత గిద్దలూరు నియోజకవర్గంలో మళ్లీ కూటమి విజయకేతనం ఎగురవేసిందని, తనపై నమ్మకంతో గెలిపించిన ఓటర్లకు, రాత్రింబవళ్లు కష్టపడిన కార్యకర్తలకు పేరుపేరునా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలను సఫలం చేసేందుకు తాను ఎమ్మెల్యే అయిన ఈ కొద్ది కాలంలోనే రికార్డు స్థాయిలో రూ700 కోట్ల రూపాయల నిధులతో తాగునీరు, సాగునీరు , వివిధ మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయించినట్లు సగర్వంగా ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ సుపరిపాలన అందిస్తున్నామన్నారు. రూ. 150 కోట్లతో రహదారుల నిర్మాణం విద్యా, వైద్య రంగానికి ప్రాధాన్యత నిచ్చామన్నారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో అంతర్గత రవాణా మెరుగుపరచడానికి సీసీ రోడ్లు, గ్రామాలను అనుసంధానించే బీటీ రోడ్లు, , అధ్వాన్నంగా మారిన ఆర్అండ్బీ ప్రధాన రహదారుల పునరుద్ధరణ కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపు150 కోట్ల రూపాయల నిధులతో పనులు పూర్తి చేశామన్నారు .. దీనితో పాటు నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల విప్లవాత్మక మార్పుల కోసం ఎస్సీ గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను, అలాగే ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించేందుకు గిద్దలూరులో 50 పడకల ఆయుష్ ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. , రైల్వే బ్రిడ్జ్, సగిలేరు రక్షణ గోడ పనుల ను త్వరలో ప్రారంభిస్తామని, పశ్చిమ ప్రకాశం పరిధిలోని గిద్దలూరు, కనిగిరి, ఎర్రగొండపాలెం, మార్కాపురం ప్రాంతాల దశాబ్దాల కల అయిన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. రైతాంగ ప్రయోజనాల కోసం నియోజకవర్గ పరిధిలో స్థానిక సాగునీటి సమస్యలను కూడా ఇప్పటికే ప్రారంభించిన పనుల ద్వారా అధిగమిస్తున్నామన్నారు. దీనితో పాటు ఎంతో కాలంగా వేధిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సమస్యను పరిష్కరిస్తామని, గిద్దలూరు పరిసరాల్లో వరద ముప్పు పొంచి ఉన్న సగిలేరు వాగుపై రక్షణ గోడ నిర్మాణాన్ని పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీల సహకారంతో కేంద్ర, రాష్ట్ర నిధులతో త్వరలోనే పూర్తి చేసి లోతట్టు ప్రాంతాల ప్రజలకు రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అబద్ధాలను తిప్పికొట్టా లని కూటమి శ్రేణులకు కోరారు. “చేసిన పనిని మనం గట్టిగా చెప్పక పోతే ప్రతిపక్షాల అబద్ధాలే నిజమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్లస్టర్ ఇంచార్జులు, మహిళా మండలి సభ్యులు, ఎన్డీఏ కూటమి శ్రేణులు అందరూ సమన్వయంతో తాము చేసే నిరంతర అభివృద్ధిని, వాస్తవాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జేవి నారాయణ, గిద్దలూరు బి ఎల్ ఏ-1 డాక్టర్ ఆకుల నాగేష్, జనసేన పార్టీ నాయకులు బెల్లంకొండ సాయిబాబా, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, జెడ్పిటిసి సభ్యులు, కూటమి పార్టీల మండల, టౌన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జులు , వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాలకొండ ఆదాయం రూ . 13,64,356

**వలేటివారిపాలెం,పెన్ పవర్ జూన్ 20**

అయ్యవారి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 13,64,356ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి. శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆదాయ వివరాలు అష్టోత్తరం ద్వారా 1,00,00 కుంకుమార్చాన ద్వారా రూ 24,400,తలనీలాల ద్వారా రూ 58,000 వాహన పూజలు ద్వారా 5,440 ప్రత్యేక దర్శనం ద్వారా 3,74,600 స్థల పురాణం పుస్తకాలు అమ్మకం ద్వారా 200 రూములు అద్దెలు రూ . 32,070 ,కవర్ల అమ్మకం ద్వారా 9,860 ,లడ్డు ప్రసాదం ద్వారా 2,19,935 అన్నదాన విరాళాలు 3,15,039, అన్నదానం ఆన్ లైన్ ద్వారా 2,05,712 , ఇతర విరాళాలు 1,09,100ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు.

# సబ్ జైల్ని తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి

**సిహెచ్. వి. రామకృష్ణ**





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 20**

గిద్దలూరు లోని సబ్ జైల్ ను ఒంగోలు జిల్లా అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ సెక్రటరీ సిహెచ్. వి. రామకృష్ణ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ప్రతి ఒక్కరి కేసుల వివరములు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలకు లోబడి ప్రవర్తించాలని,ఆవేశం అనర్థాయకమని తెలిపారు. మద్యం త్రాగి మోటారు వాహనములను నడపటం చట్టరీత్యా నేరమన్నారు.బెయిల్, సింగిల్ షూరిటీ , అర్హులకు ఉచిత న్యాయ సహాయం గురించి తెలియజేశారు.బెయిల్ పొందిన వారు, సదరు కేసు పూర్తయ్యే వరకు కోర్టు ముందు ప్రతి వాయిదాకు తప్పక హాజరు కావాలన్నారు. తదుపరి ఖైదీలకు అందుతున్న సదుపాయములను, ఆహార పదార్ధములను , సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ ,అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కె. భరత్ చంద్ర, న్యాయవాది ఎం. ఏ. రైడర్ బాబు, సబ్ జైల్ సూపరెండేంట్ యూ.లింగారెడ్డి, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి సహజ పద్ధతిలో పంటలు పండించాలి

**జిల్లా కలెక్టర్ విజయ సునీత**



**మార్కాపురం పెన్ పవర్ జూన్ 20**

రసాయనాలు, పురుగుమందులు వాడకుండా ప్రకృతి సహజ పద్ధతి లో పంటలు పండించాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత రైతులకు సూచించారు. మార్కాపురం మండలం తిప్పాయిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం తో రైతులు పండిస్తున్న పంటలను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రసాయనాలు వాడకపోవడం వల్ల నేలలోని సూక్ష్మజీవులు, వానపాములు బతుకుతాయన్నారు. దీంతోపాటు భూసారం తగ్గకుండా ఉంటుందన్నారు. జీవామృతం,పశువుల పేడ, మూత్రం, వేప గింజలతో ఇంట్లోనే కషాయాలను తయారు చేసుకోవచ్చున్నారు. వీటి వాడకం తో నేలలో సేంద్రియ పదార్థం పెరగడం వల్ల తక్కువ నీటి తోనే పంటలు పండించుకోవచ్చని తెలిపారు. విత్తనం నుంచి ఎరువు దాకా అన్నీ రైతులే తయారు చేసుకోవడం వల్ల ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా తిప్పాయి పాలెం గ్రామంలో ఇటువంటి పంటలకు అవసరమైన వివిధ రకాల కషాయాలను తయారు చేస్తున్న బి గోవిందమ్మను, ప్రకృతి పద్దతి విధానంలో సపోట, నేరేడు, సీతాఫలం, తదితర ఉద్యాన పంటలు పండిస్తున్న బిరుదుల నర్వ గ్రామానికి చెందిన వెంకటరెడ్డిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జి వ్యవసాయ శాఖ అధికారి బాలాజీ నాయక్, మైక్రో ఇరిగేషన్ పీడీ జెన్నెమ్మ, ఉద్యాన శాఖ అధికారి రమేష్, ఇతర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొమరోలు యూనియన్ బ్యాంక్ నూతన మేనేజర్గా లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరణ

**కందుకూరు యూనియన్ బ్యాంకులో మేనేజర్ గా పనిచేస్తూ బదిలీపై కొమరోలుకు వచ్చిన లక్ష్మీనారాయణ**

**కొమరోలు పెన్ పవర్ జూన్ 20**



కొమరోలు లోని యూనియన్ బ్యాంక్ నూతన మేనేజర్ గా బదిలీపై వచ్చిన వై లక్ష్మీనారాయణ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించారు. కొమరోలు లోని యూనియన్ బ్యాంకు లో మేనేజర్ గా పనిచేస్తున్న షేక్ అబ్దుల్ ఫరూక్ ను సాధారణ బదిలీలలో భాగంగా సీతారాంపురం యూనియన్ బ్యాంకు మేనేజర్ గా బదిలీ చేశారు . అబ్దుల్ ఫరూక్ స్థానంలో కందుకూరు యూనియన్ బ్యాంకు లో మేనేజర్ గా పని చేస్తున్న వై లక్ష్మీనారాయణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు .ఆ మేరకు లక్ష్మీనారాయణ అబ్దుల్ ఫారూఖ్ నుంచి మేనేజర్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. బ్యాంక్ అభివృద్ధికి ఖాతాదారుల అభివృద్ధికి మా బ్యాంకు సిబ్బంది సహకారంతో తన వంతుగా కృషి చేస్తానని, అందుకు ఖాతాదారులు, డిపాజిట్ దారులు, బ్యాంకు శ్రేయోభిలాషులు కూడా తమ వంతుగా తమకు సహకారం అందించాలని లక్ష్మీనారాయణ కోరారు. ఆ కార్యక్రమంలో బదిలీపై వెళుతున్న బ్యాంకు మేనేజర్ అబ్దుల్ ఫారూఖ్ ,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - పరిశుభ్ర ఆంధ్ర" ప్రతిజ్ఞ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 20**

గిద్దలూరు పట్టణంలోని గిద్దలూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర - పరిశుభ్ర ఆంధ్ర" కార్యక్రమం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని పరిశుభ్రత ప్రతిజ్ఞ చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇంటి పరిసరాలు, వీధులు ,బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - పరిశుభ్ర ఆంధ్ర" కార్యక్రమశీ పరిశుభ్రత వల్ల ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. గిద్దలూరును ఆదర్శవంతమైన పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుద్ధ్య సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణ ప్రజలు పాల్గొని పరిశుభ్రత ప్రతిజ్ఞ చేశారు.

## ఏపీజీబీ నూతన భవనాన్ని ప్రారంభించిన చైర్మన్ కె. ప్రమోద్ కుమార్ రెడ్డి



**పెద్దారవీడు పెన్ పవర్ జూన్ 20**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు (ఇూ+దీ) కుంట శాఖ నూతన భవనాన్ని బ్యాంకు చైర్మన్ కే. ప్రమోద్ కుమార్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఖాతాదారులకు మరింత మెరుగైన, సౌకర్యవంతమైన సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ విశాలమైన నూతన భవనంలోకి బ్యాంకును మార్చినట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం కుంట బ్రాంచ్ పరిధిలో రూ. 60 కోట్ల వరకు టర్నోవర్ జరుగుతోందని, రాబోయే రోజుల్లో ఈ టర్నోవర్‌ను రూ. 100 కోట్లకు పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల సేవల గురించి ఆయన ఖాతాదారులకు కూలంకషంగా వివరించారు. ఖాతాదారుల చిరకాల కోరికను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో ఈ బ్రాంచ్‌లో సురక్షితమైన లాకర్ సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు చైర్మన్ కీలక ప్రకటన చేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు, రైతులు, వ్యాపారస్తులు బ్యాంకు సేవలను పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఇ. వెంకటేశ్వర్లు,కుంట బ్రాంచ్ శాఖాధికారీ పి. కార్తీక్,బ్యాంకు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ఖాతాదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసతో ఆత్మహత్యలకు పరిష్కారం

### - ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల



**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 20**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జూన్ 15 నుంచి జూలై 15 వరకు నిర్వహిస్తున్న "ఆత్మహత్యలను నివారిద్దాం" అవగాహన కార్యక్రమంలో భాగంగా సంతమాగులూరు సీడీపీవో సుధా ఆధ్వర్యంలో శుక్రవారం ఏల్చూరు గ్రామంలో మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవితం ఎంతో అమూల్యమైనదని, క్షణికావేశంలో తీసుకునే ఆత్మహత్య నిర్ణయాలు కుటుంబాలను తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టివేస్తాయని వివరించారు. ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదని, ఎలాంటి కష్టాలు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ సభ్యులతో, స్నేహితులతో లేదా సంబంధిత అధికారులతో తమ సమస్యలను పంచుకోవడం ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. మహిళల భద్రత, ఆరోగ్యం, అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉండే మహిళా హెల్ప్‌లైన్ 181, ఆరోగ్య సేవల హెల్ప్‌లైన్ 104, అత్యవసర సేవల నంబర్ 112ల గురించి అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిళ్లు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ జి. ప్రమీల, అంగన్‌వాడీ టీచర్లు అపర్ణ, ఇందిరా, పద్మ, బోడెమ్మ, బసవమ్మ, తిరుమల, షాకిరున్నిసా, దుర్గ, మస్తాన్‌బీ, మస్తానమ్మ, చిన్నమ్మాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కూడా వారు పాల్గొని గ్రామ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

# గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**మన ఇల్లు, మన వీధి, మన గ్రామం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి**

**గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు**

**ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రజలంతా భాగస్వాములు కావాలి -పి 4 తో పేదరికం లేని సమాజం కోసం సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు**

**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి -ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం చింతలపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డా.స్వామి**

**జరుగుమల్లి, జూన్ 20 : పెన్ పవర్**

గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం చింతలపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డివిఎస్ బీవీ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా చెత్త ఊడ్చి రోడ్లు శుభ్రం చేశారు. అనంతరం స్వచ్ఛతపై ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో రూ.2 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు, 40 లక్షలతో ఏర్పాటు చేసిన గాంధీ పార్క్ ని మంత్రి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందిస్తున్న ఆహారం కోడిగుడ్లు మంత్రి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ...గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. మన ఇల్లు, మన వీధి, మన గ్రామం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి. ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. నేడు ఈ ఏడాదికి



రెండో విడత అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో జమచేస్తున్నాం. ప్రధాని మోదీ సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు కృషి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోడ్పాటుతో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనలో మంత్రి లోకేష్ కీలకపాత్ర పోషిస్తున్నారు. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా సిగ్గులేకుండా వెన్నుపోటు అంటూ ఆ పార్టీ నేతలు నిరసనలు చేస్తున్నారు. గత ఐదేళ్ళు రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచింది వైసీపీనే, అందుకే ఆ పార్టీని ప్రజలు 11 కు



పరిమితం చేశారు. వైసీపీ నేతలు మహిళలపై కూడా దిగజారి విమర్శలు చేస్తున్నారు. వైసీపీ నేతలు ఇకనైనా తమ తీరు మార్చుకోవాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు కూటమినేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూన్ 22 నుండి 25 వరకు శ్రీగిరి బ్రహ్మోత్సవాలు

## శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రతినిధుల వెల్లడి

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు జూన్ 20**



శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను జూన్ 22 సోమవారం నుండి 25 వ తేదీ గురువారం వరకు త్రయాహ్నిక దీక్షతో శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ రాజీవ్, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి, ఆలూరు జై శంకర్, ఆలూరు కుమార ఆత్రేయ వెల్లడించారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ స్వామి.. ఉత్తర పీఠాధిపతి శ్రీ దత్తేశ్వరానంద భారతీ స్వామి వారల దివ్య ఆశీస్సులతో.. ప్రముఖ వైఖానస ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం బ్రహ్మోత్సవాలు సంప్రదాయబద్ధంగా జరుగుతాయని పేర్కొన్నారు. **కార్యక్రమాల వివరాలు:** 22వ తేదీ సోమ వారం సాయంత్రం శ్రీగిరి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. విష్వక్సేన పూజ, మేదినీ పూజ, పుణ్యాహవాచనం, మృత్సంగ్రహణం, వాస్తు హోమం, ధ్వజదండ, ధ్వజపట గరుడ ప్రతిష్ఠ జరుగుతాయి. 23 వ తేదీ మంగళ వారం ఉదయం రక్షాబంధనం,భేరీ పూజ, ధ్వజారోహణం, విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం కుంభపూజ, బలిహోమం, 7 గంటలకు శ్రీవారికి హనుమంత వాహన సేవ సందర్భంగా పొన్నూరు వెంకట శ్రీనివాసులుచే ఆధ్యాత్మిక ఉపన్యాసం జరుగుతాయి. 24 వ తేదీ బుధవారం ఉదయం యాగశాల పూజలు, శ్రీవారి ఉత్సవమూర్తులకు విశేష స్నపన తిరుమంజనం, సాయంత్రం 6.30 లకు శ్రీవారికి ఊంజల సేవ, శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వి వి ఎస్ వినోద్ కుమార్ చే గాత్ర కచేరీ, శ్రీవారికి ఏకాంత సేవ జరుగుతాయి. 25 వ తేదీ గురువారం ఉదయం యాగశాల పూజలు , చూర్ణోత్సవం, విశేష స్నపన తిరు మంజనం, చక్ర స్నానం, సాయంత్రం ధ్వజ అవరోహణ, పూర్ణాహుతి నిర్వహిస్తారు. సాయంత్రం 6. 30 లకు శ్రీవారికి శేష వాహన సేవ సందర్భంగా ప్రముఖ కూచిపూడి నృత్య శిక్షకురాలు మంగళంపల్లి అలేఖ్య ప్రభ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన రింద శరణ్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీ కళాకారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరుగుతుంది. 26 వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్రీవారి కల్యాణం, సాయంత్రం 6 గంటలకు శ్రీవారి తిరు వీధి ఉత్సవం.. స్వర్ణ సుబ్బారావు బృందం చే కోలాట ప్రదర్శన జరుగుతాయి. బ్రహ్మాండ నాయకుడైన శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలలో పాలుపంచుకోదలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి తెలిపారు.

# 58 లక్షల రూపాయలతో నూతన సి సి రోడ్లు కు భూమిపూజ-ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 20**

గిద్దలూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ పరిధిలోని సంజీవరెడ్డి నగర్‌లో 58 లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు ముత్తుముల అశోక్ రెడ్డి భూమిపూజ చేశారు ఈ సందర్భంగా సంజీవరెడ్డి నగర్ 1వ లైన్‌లో రూ.20 లక్షలు, 2వ లైన్‌లో రూ.16.67 లక్షలు, 3వ లైన్‌లో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ల పనులను ప్రారంభించారు. ఈ రోడ్ల నిర్మాణంతో స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కలగడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కాలనీలో రోడ్లు, కాలువలు పరిశీలించి అక్కడ తీసుకోవలసిన చర్యలు గురించి మున్సిపల్ కమిషనర్ కు పలు సూచనలు చేశారు రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, గిద్దలూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పట్టణ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు , స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల నుంచి సాధారణ చార్జీలనే వసూలు చేయాలి

## సీఐ మౌలా షరీఫ్ - ఆటో డ్రైవర్లతో అవగాహన సమావేశం




**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 20**

ఒంగోలులో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షల సందర్భంగా విద్యార్థుల రాకపోకలు సజావుగా సాగేందుకు శనివారం ఒంగోలు జి.ఆర్.పి పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లతో సి.ఐ. మౌలా షరీఫ్, ఎస్ఐ టి. శ్రీరామ్ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ. మౌలా షరీఫ్ మాట్లాడుతూ, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేర్చాలని, సాధారణ ఆటో ఛార్జీలనే వసూలు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు ఛార్జీలు డిమాండ్ చేయరాదని ఆటో డ్రైవర్లకు సూచించినట్లు తెలిపారు. ఒంగోలులో మొత్తం 6 నీట్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వారికి వివరించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆటో డ్రైవర్లు సహకరించాలని కోరారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

# ఎస్.టి. కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

## ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 20**

గిద్దలూరు పట్టణంలోని ఎస్.టి. కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న సేవలు, పోషకాహార పంపిణీ, హాజరు నమోదు మౌలిక వసతులను పరిశీలించి సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు, గర్భిణీలు , బాలింతల సంక్షేమానికి కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు సక్రమంగా చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, కేంద్రాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ కార్యక్రమాల అమలుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం చిన్నారులకు అందిస్తున్న పోషక పదార్థాల స్టాక్ రిజిస్టర్ను , స్టోర్ రూమ్, చిన్నారుల భోజన రుచి ని స్వయంగా పరిశీలించినారు. ఎమ్మెల్యే కొంచెం సేపు చిన్నారులతో ఆడుతూ సరదాగా గడిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పట్టణ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మహిళాభి వృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## జిల్లా వెలుగు ప్రాజెక్టు అడిషనల్ పిడి నీలకంఠారెడ్డి స్పష్టం

**పొదిలి, పెన్ పవర్, జూన్ 20**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా వెలుగు ప్రాజెక్టు అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ నీలకంఠారెడ్డి చెప్పారు. శనివారం నాడు పొదిలిలో జరిగిన డ్వాక్రా మహిళా సంఘాల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ పీడీ నీలకంఠారెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగపరచుకోవడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని కోరారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ప్రభుత్వ ఆశయాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేవిధంగా డ్వాక్రా సంఘాల మహిళలు చూడాలని ఆయన సూచించారు. సమావేశంలో ఐ బి డి పి ఎం లక్ష్మీరెడ్డి, పొదిలి వెలుగు ఏపీఎం సుధాకర్, సి సి లు రాజయ్య, దాసు, వెంకటరెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మెహరున్నీసా బేగం, కార్యదర్శి అరుణ, కోశాధికారి సులోచన, అకౌంటెంట్ శ్రీదేవి తోపాటు ఈ సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అల్లినగరం మండల ప్రాథమిక పాఠశాలకు దాతలు అందజేసిన సహాయం మరువరానిది

## పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె రామప్రసాద్ కృషి అభినందనీయం -కొమరోలు ఎంఈఓ 2 టి శ్రీనివాసన్ రెడ్డి.





**కొమరోలు పెన్ పవర్ జూన్ 20.**
కొమరోలు మండలం అల్లినగరంలో గల మండల ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ఆ గ్రామ దాతలు చేసిన సహాయం మరువరానిదని కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 టి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఆ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న అదే గ్రామానికి చెందిన కత్తెర గండ్ల రామప్రసాద్ పాఠశాల స్థితిగతులను దాతలకు వివరించి పాఠశాల అభివృద్ధికి సహకరించవలసినదిగా ఆ గ్రామంలోని దాతలకు విజ్ఞప్తి చేశారు .అందుకు స్పందించిన ఆ గ్రామానికి చెందిన గొడ్లవీటి నాగభూషణరావు సతీమణి స్వర్గీయ లీలావతి జ్ఞాపకార్థం వారి మనుమడు గొడ్లవీటి అనిల్ గోవిందు 10,000 రూపాయలురూపాయలు విలువచేసే నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలు తదితర విద్యార్థులకు అవసరమైన వస్తు సామాగ్రిని కొనుగోలు చేసి పాఠశాలకు అందజేశారు. అదే గ్రామానికి చెందిన మరో దాత కుసుమాల సాయన్న విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు అవసరమైన 7000 రూపాయలు విలువచేసే 70 స్టీల్ ప్లేట్లను కొనుగోలు చేసి పాఠశాలకు అందజేశారు. అదే గ్రామానికి చెందిన మరో దాకా సానే పిచ్చయ్య కుమారుడు శివ నాగేంద్రుడు 11000 రూపాయలు విలువ చేసే డిస్ప్లే బోర్డు లు, మైక్ సెట్, టైమింగ్ బెల్ తదితర వస్తువులను కొనుగోలు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ ప్రసాద్కు దాతలు అందజేశారు .కాగా శనివారం ఆ పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొమరోలు మండలవిద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు, టీ శ్రీనివాస్ రెడ్డి దాతలు అందజేసిన వస్తు సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేసి దాతలను అభినందించారు. ఆ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి 2 టీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలల కాపీ అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు దాతర సహకారం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామంలోని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అల్లినగరం గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు గొడ్లవీటి అనిల్ గోవిందు, సాయన్న, సానే శివ నాగేంద్రుడు విద్యార్థులకు అవసరమైన వస్తు సామాగ్రిని కొనుగోలు చేసి పాఠశాలకు అందించడం అభినందనీయమని అంటూ దాతలను అభినందించారు. పాఠశాల స్థితిగతులను దాతలు వివరించి సహాయ సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు కే రామప్రసాద్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఆ కార్యక్రమంలో దాతలతో పాటు గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామప్రసాద్, సహోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సంగపేటలో నూతన సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ముత్తుముల క్రిష్ణ కిశోర్





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 20**
రాచర్ల మండలం సంగపేట గ్రామం లో నూతన శ్రీ సీతారాములవారి విగ్రహ ప్రతిష్ఠ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తులు క్రిష్ణ కిశోర్ కు మేళ తాళాలతో సాదర స్వాగతం పలికారు అనంతరం ఆలయకమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. హోమం నవధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు సమర్పించి ఆశీర్వాదం పొందినారు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. గ్రామ ప్రజలందరికీ శ్రీ సీతారాములవారి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు స్థానిక ప్రజాప్రతినిధులు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం లో పాల్గొన్నారు.

# వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

## పట్టణ ఎస్ఐ విశ్వనాథరెడ్డి





**మార్కాపురం పెన్ పవర్ జూన్ 20**
వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని పట్టణ ఎస్ఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక శ్రీలక్ష్మీ చెన్నకేశవ బుక్ షాప్ సెంటర్ వద్ద ఎస్ఐ,పోలీసు సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ట్రిపుల్ రైడింగ్ చేస్తున్నవారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న వారికి చలానాలు విధించారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అతివేగం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ఇద్దరికి మించి ముగ్గురు బైక్‌పై ప్రయాణించడం, సీట్‌బెల్ట్ లేకుండా వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని ఎస్సై విశ్వనాథరెడ్డి తెలిపారు.

# కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఖేత్ బచావో అభియాన్ ర్యాలీ






**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 20**
సి.ఎస్.పురంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో బి.ఎస్.సి. వ్యవసాయ విద్యార్థులు శనివారం 'ఖేత్ బచావో అభియాన్' ర్యాలీ సియస్ పురం గ్రామం లో నిర్వహించారు. నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడం మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించడం యొక్క ప్రాముఖ్యత గురించి రైతులలో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.ఈ ర్యాలీకి విద్యార్థులు, అధ్యాపక బృందం మరియు అసోసియేట్ డీన్ డాక్టర్ రఘుపతి హాజరయ్యారు. వీరందరూ రైతులలో అవగాహన వ్యాప్తి చేయడంలో చురుకుగా పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు రైతులతో ముచ్చటించి పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి మరియు నేల సారవంతాన్ని కాపాడటానికి పురుగుమందులు, ఎరువులను విచక్షణారహితంగా ఉపయోగించడం సహజ వనరులను పరిరక్షిస్తూనే దీర్ఘకాలిక ఉత్పాదకతను మెరుగుపరచడానికి సేంద్రియ వ్యవసాయ పద్ధతులు మరియు సుస్థిర వ్యవసాయ విధానాలను అవలంబించాలని తెలిపారు.నేల ఆరోగ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ సమతుల్య పోషకాల వినియోగం మరియు సమర్థవంతమైన పంట నిర్వహణను నిర్ధారించుకోవడానికి క్రమం తప్పకుండా నేల పరీక్షలు చేయించుకోవాలని రైతులకు సూచించారు.విద్యార్థులు ఈ ప్రచార లక్ష్యాలను తెలియజేస్తూ చార్టులు, ప్లకార్డులు మరియు అవగాహన నినాదాలను ప్రదర్శించారు.

# 6 సెంటర్లు... 1821 మంది అభ్యర్థులు

## - నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు - కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ






**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 20**
ఈనెల 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు చెప్పారు. పరీక్షలు జరిగే ఒంగోలు నగరంలోని 6 సెంటర్లను జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన రాజుతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఒంగోలులోని నవోదయ, కేంద్రీయ విద్యాలయం, దామచర్ల ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, డి.ఆర్.ఆర్.ఎం. పాఠశాల, పివిఆర్ బాలుర పాఠశాలలను ఈ పరీక్షకు ఎంపిక చేశారు. వీటితోపాటు ప్రశ్న పత్రాలను భద్రపరిచే కర్నూలు రోడ్డులోని భారతీయ స్టేట్ బ్యాంకు లోని లాకర్ సదుపాయాన్ని కూడా వీరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఈ 6 కేంద్రాలలో ఆదివారం జరిగే పరీక్షకు 1821 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని చెప్పారు. ఎన్.టి.ఏ. ఆదేశాల మేరకు మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమన్నారు. పరీక్ష ప్రశాంతంగా జరిగేందుకు ఆయా కేంద్రాల్లో అవసరమైన పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య శిబిరం, అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ ద్వారా రవాణా సదుపాయం వంటి మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించినట్లు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించామన్నారు. మొత్తం ఆరు కేంద్రాలను రెండు జోన్లుగా విభజించి, మరింత భద్రత పర్యవేక్షణ కోసం ప్రతి జోనుకు అదనంగా ఇన్స్పెక్టరును కూడా కేటాయించామన్నారు. ఒంగోలుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బస్టాండు, రైల్వే స్టేషన్లలో కూడా పోలీసుల ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వీరి వెంట డిఆర్ఓ మాధురి, ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, డి.ఎస్.పి. ఆర్. శ్రీనివాసరావు, పరీక్షల కోఆర్డినేటర్ అయిన కేంద్రీయ విద్యాలయ ఇంచార్జ్ ప్రిన్సిపల్ మనీష్, ఇతర అధికారులు ఉన్నారు.

# సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలి

## యూ.టీ.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 20**
గిద్దలూరు లోని యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి.పిచ్చయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డిలు హాజరై ఉపాధ్యాయుల సమస్యల మీద చర్చించారు.సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు చేయించే దిశగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం టెట్ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విద్యాహక్కు చట్టంలో మార్పులు చేయించాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఎస్.ఎస్ ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక కేడర్ల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన విషయాలు, మెమో నెంబర్ :57 కు సంబంధించిన 2003 డీఎస్సీ పాత పెన్షన్ విధానాన్ని తెలియజేశారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసులు ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ విషయాలను తెలియజేశారు. గిద్దలూరు డివిజన్లో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో 600 మంది ఉపాధ్యాయులు సభ్యత్వం స్వీకరించిన సందర్భంగా మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి గిద్దలూరు డివిజన్ నాయకత్వాన్ని అభినందించారు. జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ ఆర్.టీ.ఈ యాక్ట అసంబద్ధ నిర్ణయాలు ఇన్ సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా న్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి, మహిళా జిల్లా కార్యదర్శి మాధవి దేవి, జిల్లా సిపిఎస్ కన్వీనర్ ఆవుల రాజు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, గిద్దలూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రా రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రాచర్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘురాం, రంగారెడ్డి, కొమరోలు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి ,సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, జయచంద్రా రెడ్డి,కృష్ణయ్య, మురళీధర్ రెడ్డి, సలాం, హకీం, గిద్దలూరు డివిజన్ పరిధిలోని సంఘ సభ్యులు తదితరులు పాల్గొని ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన పోలయ్య, వేమయ్య, మహబూబ్ పిరా లను సన్మానించారు.

# మైనర్లతో పనులు చేయించుకుంటే చర్యలు తప్పవు -పొదిలి సిడిపిఓ సుధా మారుతి

**పొదిలి, పెన్ పవర్, జూన్ 20**
మైనర్ల తో పనులు చేయించుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని పొదిలి ఐసిడిఎస్ సిడిపిఓ పి. సుధా మారుతి హెచ్చరించారు. శనివారం నాడు పొదిలి పట్టణంలో కార్మిక శాఖ తో పాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొదిలి సిడిపిఓ సుధా మారుతి మాట్లాడుతూ షాపుల్లో మైనర్లను చేర్చుకొని వారి ద్వారా పనులు చేయించుకుంటే అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని




సిడిపిఓ సుధా మారుతి హెచ్చరించారు. మైనర్ పిల్లలు పాఠశాలల్లో ఉండాలే తప్ప, కార్మికులుగా పనిచేయరాదని ఆమె చెప్పారు. పేద వర్గాలకు చెందిన పిల్లలకు కూడా ప్రభుత్వ పాఠశాలలతో పాటు వారికి హాస్టల్ వసతిని కూడా కల్పించగలమని ఆమె చెప్పారు. అంతే తప్ప బడి ఈడు పిల్లలను కార్మికులుగా మార్చి, వారి బంగారపు భవిష్యత్తును పాడు చేయవద్దని సిడిపిఓ సుధా మారుతి కోరారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మాలకొండపై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన

## ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ పి.రాజాబాబు





**వలేటివారిపాలెం, పెన్ పవర్ జూన్ 20**
ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం కొండపైన యాగశాల వెనుక 5.6 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం శంకుస్థాపన చేశారు. ముందుగా వారు లక్ష్మి నరసింహ స్వామి, అమ్మ వార్లను దర్శించుకున్నారు . ఆలయ అర్చకులు గౌరి శంకర్ నృసింహ చార్యులు తీర్థ ప్రసాదాలు వారికి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ రెండేళ్లలో మాలకొండ దేవస్థానం అభివృద్ధికి సుమారు 10 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని చెప్పారు. భక్తుల సౌకర్యం కోసం అదనపు వసతి గదులు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణం, కొండపైకి మెట్లమార్గం అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు త్వరలోనే మొదలవుతాయన్నారు. ఇంకా 1.75 కోట్ల రూపాయలతో అన్న ప్రసాద భవనం అందుబాటులోకి రానుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ ఈవో పి.శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ టీడీపీ పరిశీలకురాలు శ్రావణి రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, పెగడ శ్రీనివాసులు, పలువురు నేతలు పాల్గొన్నారు.

# రెడ్డి శేఖర్ రాయల్ ను కలిసిన ఆకుపాటి వెంకటేష్

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 20**
ఇటీవల శస్త్రచికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రాయల్ పీపుల్స్ ఫ్రంట్ ఫౌండర్ రెడ్డి శేఖర్ రాయల్ ను శనివారం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శేఖర్ రాయల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, వైద్యుల సూచనల మేరకు పూర్తిస్థాయిలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోయిన రాయుడు, కంట కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

## సమాజానికి సేవ చేసే ఉత్తమ ఫార్మాసిస్టులుగా ఎదగాలి - డాక్టర్ అవినాష్

**గంగవరం, పెన్ పవర్, జూన్ 20**

ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో 2022-2026 బ్యాచ్ బి.ఫార్మసీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ అవినాష్ గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు సమాజ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తారని, వృత్తిపరమైన నైతిక విలువలు, నిజాయితీ, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఆదర్శ కాలేజ్ నుంచి పట్టభద్రులవుతున్న విద్యార్థులు దేశానికి, సమాజానికి ఆదర్శవంతమైన ఫార్మాసిస్టులుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

కళాశాల చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాసంలో చూపిన కృషి అభినందనీయమని, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ నాగమణి మాట్లాడుతూ పట్టభద్రులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉన్నత విద్యను అభ్యసించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ జీవితంలో సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఉందని, కష్టపడినంత మేరకు అభివృద్ధి సాధ్యమవుతుందని విద్యార్థులకు



సూచించారు. డైరెక్టర్ డాక్టర్ హారిక మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీతో సరిపెట్టుకోకుండా ఉన్నత విద్య, ప్రత్యేక నైపుణ్యాలను సంపాదించుకోవాలని సూచించారు. డాక్టర్ ప్రవళిక మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో బాధ్యతాయుతంగా పనిచేయడంతో పాటు జీవితంలో క్రమశిక్షణ, సమయపాలనతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్లకు, అలాగే అకాడమిక్, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో విశేష ప్రతిభ ప్రదర్శించిన




విద్యార్థులకు మెడల్స్, బహుమతులు అందజేసి సత్కరించారు.

గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులు మాట్లాడుతూ తమకు నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యాలను అందించిన ఆదర్శ కాలేజ్ యాజమాన్యానికి, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ విజయానికి అండగా నిలిచిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుజిని, కళాశాల కోఆర్డినేటర్ పి శ్రీనివాస్, కళాశాల యాజమాన్య సభ్యులు, వివిధ విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శించుకున్న టిడిపి నాయకులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 20**

కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తులచే ఆరాధించబడుతున్న తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని శనివారం మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, టిడిపి సీనియర్ నాయకులు తోడేటి గోపి, శ్రీనివాస్ వర్మ, తోట చిన్న, బత్తుల వెంకటాద్రి దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు పొందారుఅనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆలయ విశిష్టతను, ఆధ్యాత్మిక మహిమాన్వితాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తిరుమల క్షేత్రం ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందన్నారు.

# నరసింహస్వామిని దర్శించుకున్న చెరుకుపల్లి, నాగిశెట్టి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 20**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని శనివారం సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, పోకల మాల్యాద్రి సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి గోత్రనామాలతో వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందజేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం వారు ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపి స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకటరెడ్డి, నాగిశెట్టి చిన్న మాలకొండయ్య మాట్లాడుతూ స్వామి వారి క్షేత్రం ఆధ్యాత్మిక ప్రశాంతతకు నిలయంగా నిలుస్తూ భక్తులు మనశ్శాంతిని ప్రసాదిస్తుందని అన్నారు పకృతి అందాలు కొండలు దట్టమైన నల్లమల శేషాచలం లోయల మధ్య వెలిసిన పెంచలకోన శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం భక్తుల కోరికలు తీర్చే మహిమాన్వితమైన పుణ్యస్థలమని అన్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ క్షేత్రం ఆధ్యాత్మిక చైతన్యానికి నిలయంగా నిలుస్తోందని పేర్కొన్నారు. స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# రైతులకు అండగా మా ప్రభుత్వం

### - ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అన్నదాత సుఖీభవ

### - పి.యం కిసాన్ నగదు పంపిణీ.

**పెన్ పవర్ ,కంభం జూన్ 20**

రైతులకు అండగా మా ప్రభుత్వం పనిచేస్తుందనిఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. శనివారం కంభం మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ పి.ఎం. కిసాన్ రైతన్న మీ కోసం ఈ ఏడాది నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం మరియు వ్యవసాయాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పి.ఎం. కిసాన్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 5 వేలు కేంద్ర ప్రభుత్వం 2 వేలు మొత్తం 7వేల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. నియోజకవర్గం లో మొత్తం 34,649 మంది రైతులకు 25.43 కోట్ల రూపాయలు లబ్ధి పొందడం జరిగిందన్నారు. ప్రతి రైతుకు నేరుగా వారి ఖాతాలో నగదు జమ చేస్తు సహాయాన్ని కూటమి ప్రభుత్వం అందజేస్తోందని పేర్కొన్నారు. రైతులకు అందుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లు వైస్ చైర్మన్ లు యార్డ్ డైరెక్టర్లు లు వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.





# పరిసరాల పరిశుభ్రత మనందరి భాద్యత

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు




**పెన్ పవర్, సంతమాగులూరు, జూన్ 20**

సంతమాగులూరు మండలం వెల్లలచెరువు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారాన్ని నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, బాపట్ల పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఆలూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు గ్రామంలో పర్యటించి పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు, కాలువలు, చెరువుల పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా మరుగుదొడ్లు, పాఠశాలల ప్రాంగణాల పరిశుభ్రతను సమీక్షించి గ్రామస్థులతో మాట్లాడారు. స్వచ్ఛత అనేది కేవలం ఒకరోజు కార్యక్రమం కాదని, ప్రతి కుటుంబం నిత్యజీవితంలో అలవర్చుకోవాల్సిన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేయడం, ఇంటింటా చెత్త సేకరణకు సహకరించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెరగడం ద్వారా గ్రామాలు సర్వాంగ సుందరంగా మారుతాయని వివరించారు. పరిశుభ్రమైన పరిసరాలు ఉంటే దోమలు, అంటువ్యాధులు, సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని, గ్రామాభివృద్ధికి స్వచ్ఛతే తొలి మెట్టు అని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామ ప్రజలు కలిసి శ్రమదానం నిర్వహించి గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా చెత్తరహిత, వ్యాధిరహిత, పచ్చదనంతో కూడిన గ్రామాల నిర్మాణమే లక్ష్యమని గ్రామ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛతను సామాజిక బాధ్యతగా స్వీకరించి గ్రామ అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి నల్లూరి శివరాం ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు మోహన్ రంగా, పూర్ణాచంద్, రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి చింతా వెంకయ్య, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువజన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టేందుకే సంబరాలు

## వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్

57

**మార్కాపురం పెన్ పవర్ జూన్20**

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామని కూటమి ప్రభుత్వం సంబరాలు చేయడం వెనక ప్రజలను మభ్యపెట్టే కుట్ర దాగివుందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. ప్రజలేమీ అవివేకులు కాదని, కూటమి సర్కార్ ఏ హామీ అమలు చేసింది వేటిని విస్మరించిందన్న చిట్టా వారి వద్ద ఉందని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో ఆ చిట్టా విప్పి ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. వైసీపీ హయాంలో దాదాపు 95 శాతం పూర్తయిన వాటిని పూర్తిచేసి సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ను వైసీపీ 95శాతం మేర పూర్తి చేసిందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో కొన్ని మెడికల్ కాలేజీ భవనాలు పూర్తిచేయలేదని కూటమి నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, జగన్ ప్రభుత్వం హయాంలో కొన్ని మెడికల్ కాలేజీ భవనాలు పూర్తికాకపోతే నేడు ఆ కాలేజీల్లో మెడికల్ విద్యార్థుల ప్రవేశాలు ఎలా సాధ్యమయ్యాయని అయన ప్రశ్నించారు. మార్కాపురం పట్టణంలో నిర్మాణంలోఉన్న మైనార్టీ షాదీఖానా వైసీపీ సర్కార్ 70శాతం మేర పూర్తి చేసినా మిగిలిన వాటిని పూర్తిచేయకుండా కాలయాపణ చేస్తున్న కూటమి




సర్కార్ దీనిపై సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి సమాధానం చెప్పకపోతే ఎన్నికల సమయంలో ఓటు రూపంలో సమాధానం ఇస్తారని ఆయన హెచ్చరించారు.

# బదిలీపై వెళుతున్న బ్యాంకు మేనేజర్ అబ్దుల్ ఫారూఖ్ కు ముస్లిం జమాయత్ సన్మానం


**కొమరోలు పెన్ పవర్ జూన్ 19**

కొమరోలు లోని యూనియన్ బ్యాంకులు గత మూడు సంవత్సరాలుగా మేనేజర్ గా పని చేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా ప్రకాశం జిల్లా సీతారాంపురం లోని యూనియన్ బ్యాంక్ కి మేనేజర్ గా బదిలీపై వెళ్తున్న షేక్ అబ్దుల్ ఫారుక్ కు ముస్లిం జమాయత్ ఘనంగా సన్మానించింది. శుక్రవారం జుమ్మా నమాజు సందర్భంగా అబ్దుల్ ఫారుక్ ను జమాయత్ తో పాటు మత పెద్దలు జుమ్మా నమాజ్ కు హాజరైన భక్తులు అభినందనలు తెలుపుతూ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆ సందర్భంగా పేస్ ఇమామ్ షఫీ ఉల్లా మాట్లాడుతూ, అబ్దుల్ ఫరూక్ గత మూడు సంవత్సరాలుగా కొమరోలు లోని యూనియన్ బ్యాంకు లో మేనేజర్ గా పనిచేసి సమర్థవంతంగా విధులను నిర్వహించారని తెలిపారు. బ్యాంకు అభివృద్ధితో పాటు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి అందరి ఆదరాభిమానాలు పొందారని తెలిపారు. అర్హులైన ముస్లిం సోదరులకు బ్యాంకు పరంగా సహాయ సహకారాలు అందించి వారి జీవనోపాధికి తోడ్పడ్డారని పేర్కొన్నారు. వృత్తి




ధర్మంగా బ్యాంకు మేనేజర్ గా పని చేస్తూనే ఐదు పూటలా నమాజ్ కు వస్తున్నారని ,అంతేకాక రంజాన్ మాసం లో 30 రోజులపాటు ఉపవాసాలు ఉంటూ అల్లా కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు. సీతారాంపురం లో కూడా మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఆ కార్యక్రమాలు మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులతోపాటు , పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మన్నేపల్లి వారి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు





**సి ఎస్ పురం, పెన్ పవర్ జూన్ 20**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు కుమారుడు వెంకట సాయి నిశ్చితార్థ వేడుకలు తిరుపతిలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు బంధువులు స్నేహితులు భారీ సంఖ్యలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి, శ్రీనివాస్ వర్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గ్రంధి హేమ సుందరం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఇండ్ల వెంకట సత్యం, జర్నలిస్ట్ తీకెనం బాబురావు టిడిపి నాయకులు రేనాటి వెంకటేశ్వర్లు, తోట రవికుమార్, బోయిన రాయుడు, మన్నేపల్లి నవీన్ బోయిన మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్ర ఒంగోలు సాధన ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

### - ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 20**

ఒంగోలు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. శనివారం స్థానిక కొత్త పట్నం బస్టాండ్ సర్కిల్ వద్ద స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ నగరంలో పరిశుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ, ప్రజల భాగస్వామ్యంతో నగర అభివృద్ధి లక్ష్యాలపై అందరకి అవగాహన వుండాలని అన్నారు. స్వచ్ఛమైన, సుందరమైన ఒంగోలు నిర్మాణం ద్వారానే స్వర్ణ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించగలమని ఎమ్మెల్యే చెప్పారు. ఒంగోలు నగరంలో నాణ్యమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంతో పాటు నగరంలో సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఒంగోలు రూపురేఖలను మార్చేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఒంగోలు ఏ.ఏంసీ ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, టిడిపి నగర అధ్యక్షులు బండారు మదన్, మాజీ కార్పొరేటర్లు దాచర్ల రమణయ్య, అంబూరి శ్రీనివాసరావు, మునిసిపల్ అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com